నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం
10 ఏప్రిల్
2024
పేజీలు 12
అమరావతి

# వాలంటీర్లకు రూ.10.వేల గౌరవ వేతనం ఇస్తాం



- రాబోయేది కూటమి ప్రభుత్వమే
- అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తాం
- ఉగాది వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు.

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగు వారికి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మంగళవారం శ్రీ క్రోధి నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పునర్ నిర్మాణం చెప్పాల్సిన అవసరం ఉందని చెప్పారు.. వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని కూటమిగా ఏర్పడ్డాం అన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర సాయం అవసరం. అని జరిగే ఎన్నికల్లో. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వమే ఏర్పడుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. సమాజంలో సైకో జగనుకు స్థానం లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రజలదే. సూపర్ సిక్స్ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మన మేనిఫెస్టో ప్రజల్లోకి వెళ్తే వైసీపీకి డిపాజిట్లు రావని.. త్వరలో ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తాం అని ప్రకటించారు. వృద్ధులకు పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టిన పార్టీనే టీడీపీయే అన్నారు. రూ. 200 ఉన్న పెన్షన్ను రూ. 2000 చేసిన ఘనత టీడీపీదే. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వృద్ధులకు రూ. 4000, దివ్యాంగులకు రూ. 6000 పెన్షన్ ఇస్తాం అని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి రూ. 14 లక్షల అప్పు ఉందన్నారు. అవి తీర్చాలన్నారు. టీడీపీ హయాంలో ముస్లింలకు ఎప్పుడూ ఇబ్బంది రాలేదు. పేదరికం లేని సమాజం.. ఇది ఎన్టీఆర్ ఆదేశం.. దీన్ని సాధించడానికి నేను సంకల్పం తీసుకున్నాను అన్నారు. పెన్షన్లు పేరుతో జగన్ రాజకీయం చేస్తున్నారు. వైసీపీ కార్యకర్తలు వృద్ధులను ఎండలో నిలబెట్టారు. ఇది కొత్త వార్త.. వలంటీర్ల వ్యవస్థే లేదంట. వాలంటీర్ల వ్యవస్యను రద్దు చేస్తూ రహస్య జీవో ఏమైనా తెచ్చారా..? వాలంటీర్ల వ్యవస్థపై తొలి సంతకం అంటే.. ఇప్పుడు వాలంటీర్ల వ్యవస? లేనట్టేగా..? అని ప్రశ్నించారు. జగన్ వాలంటీర్లను మోసం చేస్తున్నారన్నారు. జగన్ ఎంత స్వార్థపరుడో వాలంటీర్లు అర్థం చేసుకోవాలని సూచించారు. తాము అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థ కొనసాగిస్తాం.. వారికి రూ. 10 వేలు గౌరవ భృతి కల్పిస్తాం అన్నారు. ఇదే కాకుండా వలంటీర్లల్లో చదువుకున్న వారికి అద్భుతమైన ఉపాధి కల్పిస్తాం. అని.హామీ ఇచ్చారు తప్పుడు పనులు చేసి వాలంటీర్లు జైలుకు వెళ్లొద్దు.. రాష్ట్ర ప్రగతితో వాలంటీర్లు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. దశా, దిశా నిర్దేశం చేసుకోవడానికి ఉగాది పండుగ ఓ వేదిక. తెలుగు వారికి కొత్త ఏడాది ఉగాది నుంచే ప్రారంభం అవుతుంది. ప్రకృతికి, పండుగలకు సంబంధం ఉంది. చైత్ర మాసం నుంచి ప్రజా చైతన్యం వెల్లువెత్తాలి. మంచి రోజులు రావాలని అందరూ సంకల్పం తీసుకోవాలి. ప్రజలందరికీ ప్రగతితో పాటు సాధికారత రావాలి. ధరలు తగ్గాలి, శాంతి భద్రతలు ఉండాలి,

మిగతా 2వ పేజీలో



## ఉగాది వేడుకల్లో సీఎం జగన్ దంపతులు

### ఆశీర్వదించిన వేద పండితులు
### పాల్గొన్న పలువురు వైకాపా నేతలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర చేపట్టిన వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. రాష్ట్రాన్ని మరోసారి ఎన్నికల ప్రచారంలో కలియతిరిగే పనిలో పడిపోయారు. అయితే, ఉగాది పర్వదినం సందర్భంగా.. మంగళవారం తన బస్సు యాత్రకు విరామం ఇచ్చారు. తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వైఎస్ భారతి దంపతులకు వేద పండితుల ఆశీర్వచనం చేశారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా.. సోమవారం పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం గంటావారిపాలెంలో జగన్ బస చేశారు. బస చేసిన ప్రాంతంలో ఉగాది సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దంపతులకు ఆశీర్వచనం ఇచ్చిన పండితులు.. శాలువా కప్పి, అక్షింతలు చల్లి ఆశీర్వాదం ఇచ్చి.. ఆ తర్వాత వారికి ఉగాది పచ్చడి ఇచ్చారు. పండితులు అందించిన ఉగాది పచ్చడిని సీఎం దంపతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత నరసరావుపేట పార్లమెంటు వైకాపా అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, వినుకొండ అసెంబ్లీ వైకాపా అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు ఎమ్మెల్సీ, లేళ్ల అప్పిరెడ్డి సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

# నందిగామలో.. గల్లీకో క్రికెట్ బెట్టింగ్ మాఫియా



- క్రికెట్ మోజులో బలవుతున్న యువత.
- ఆటను ఆస్వాదించే స్థాయిని దాటి బెట్టింగ్ లకు పాల్పడుతున్న వైనం.
- హైదరాబాద్ లో బెట్టింగ్ కు బలైన కుటుంబం
- అదే వృత్తాంతం నందిగామలో జరగనున్నదా..?

**నందిగామ, మేజర్ న్యూస్**

గత 25 రోజులుగా ఐపీఎల్ క్రికెట్ మ్యాచులు జరుగుతున్న విషయం పాఠకులకు తెలిసినదే. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ను ఆదరించే వారిలో భారతదేశం ముందు స్థానంలో నిలబడుతుందని కాదనలేని సత్యం. క్రికెట్ ను మనవాళ్లు ఎంతగా అభిమానిస్తారు అంటే కొన్ని కొన్ని మ్యాచ్ లు జరుగుతున్నప్పుడు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే సెలవు దినముగా ప్రకటించిన సందర్భాలు అనేకంగా ఉన్నాయి. ప్రసార మాధ్యమాలలో వచ్చిన అనేక విప్లవాత్మకమైన మార్పుల వలన క్రికెట్ టాస్ నుంచి చివరి బంతి వరకు కాకుండా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఎవరు అత్యధిక సిక్సర్లు ఎవరు ఎంత బాగా ఆడారు అనే తదితర అంశాలను ఈ రోజున ప్రేక్షకుడు, క్రికెట్

మిగతా 2వ పేజీలో

## కొత్త సంవత్సరంలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాము

గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్,మోడీ గార్ల నేతృత్వంలో ప్రజాప్రభుత్వాన్ని స్థాపించబోతున్నట్లు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థి గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం శ్రీనివాసరావు పేటలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గారి కార్యాలయంలో ఉగాది పండుగ సందర్భముగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరి జీవితాల్లో ఈ ఉగాది నుండి సిరి,సంపదలు, భోగభాగ్యాలు వెల్లివిరియాలని మాధవి ఆకాంక్షించారు. కార్యాలయంలో పార్టీ నేతలకు ఉగాది పచ్చడి మరియు ప్రసాదాలు అందజేశారు. అనంతరం టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగిన ఉగాది వేడుకలకు హాజరయ్యి,అధినేత నారా చంద్రబాబు నాయుడు గారికి పుష్పగుచ్ఛము అందజేసి మాధవి శుభాకాంక్షలు తెలిపారు. గుజ్జనగుండ్ల నాయి బ్రాహ్మణ కాలనీలో జరిగిన నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో మాధవి పాల్గొన్నారు.

## గ్రంధి రమేష్ బాబుకు అవార్డు అందజేత



**విజయవాడ , మేజర్ న్యూస్ :** పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ వారు 2023౼2024 ఆర్థిక సంవత్సరంలో అత్యధికమైన బ్యాంకు లావాదేవీలు కస్టమర్లుగా ఎక్కువ మందిని చేర్పించినందుకు విజయవాడ బ్రాంచ్ ఏజెంట్గా పనిచేస్తున్న గ్రంధి రమేష్ బాబుకి పీపుల్స్ మాక్స్ క్రెడిట్ సొసైటీ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ ఎల్లారావు , జోనల్ చైర్మన్ పరుస్సురం బ్రాంచ్ చైర్మన్ దాసు తదితర సమక్షంలో చైర్మన్ అవార్డును ప్రధానం చేశారు

## వాలంటీర్లకు రూ.10.వేల గౌరవ వేతనం ఇస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి, సంక్షేమం అందరికీ అందాలి. సంపద సృష్టించాలి.. ఆ సంపదను మంచికి ఉపయోగించాలని చంద్రబాబు ఆకాక్షించారు. ఆర్యవైశ్యులు తాము సంపాదించిన దాంట్లో కొంత భాగం బాధ్యతగా ప్రజా సేవ కోసం ఖర్చు పెడతారు. మంచి, చెడు అన్నింటిని సమానంగా చూడాలనే తత్వంతో ఉగాది పచ్చడన్న ఆయన.. వైసీపీ ప్రభుత్వంలో మంచి లేదు.. అంతా చెడే.. మొత్తం చేదు, కారంగానే మార్చారని ఎద్దేవా చేశారు. సంక్షేమం పేరుతో పది రూపాయలిచ్చి.. రూ. 100 లాగేస్తున్నారు. పేదలను మరింత పేదలుగా చేసే విధానాలను వైసీపీ అమలు చేస్తోంది. ఉగాది రోజున మళ్లీ మంచి రోజులు రానున్నాయనే సంకల్పం తీసుకోవాలి. ప్రజలకి అండగా ఉండేందుకే ఓ కూటమిగా వచ్చాం. విభజన తర్వాత పెన్షన్లు ఇవ్వగలమా..? లేదా..? అని ఆందోళన ఉండేది. కానీ, సంపద సృష్టించి పేదలకు న్యాయం చేయాలనే సంకల్పంతో పని చేశాం అని గుర్తుచేసుకున్నారు. అనేక పరిశ్రమలు తెచ్చాం. రూ. 16 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకున్నాం. తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ నుంచి మహా ప్రస్థానం వాహనాల వరకు పేదలకు అండగా నిలిచాం. పుట్టుక నుంచి చనిపోయే వరకు పేదలకు అండగా నిలిచిన పార్టీ టీడీపీయే అన్నారు. సంక్షేమాన్ని పేదలకు పరిచయం చేసిందే టీడీపీ అన్నారు.

## పలుచోట్ల నగదు సీజ్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంగళ వారం ఫ్లైయింగ్ స్క్వాడ్ లు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి నిర్వహించిన తనిఖీలలో పశ్చిమ గుంటూరు నియోజకవర్గ పరిధిలో రూ.50,000/-ల విలువ గల డ్రగ్స్, తాడికొండ నియోజకవర్గ పరిధిలో రూ.1,63,500/- నగదు, తూర్పు గుంటూరు నియోజకవర్గ పరిధిలో రూ.2,79, 000/- నగదును సీజ్ చేశారు. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన తనిఖీలలో ఏప్రిల్ 9వ తేది సాయంత్రం 6 గంటల వరకు రూ.2,05,41,680/- ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు అధికారులు చెప్పారు.

# మరింత గొప్ప పాలనకు ఈ ఉగాదే నాంది

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- ఇది పేదల జీవితాల్లో క్రాంతి నామ సంవత్సరం
- పెత్తందారుల పార్టీలపై యుద్ధం ప్రకటించండి
- వచ్చే ఐదేళ్లూ మరిన్ని అద్భుతాలకు జగనన్న సిద్ధం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు



ఈ ఉగాది మరింత గొప్ప పాలనకు నాంది పలుకబోతోందని, ఈ ఏడాది జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీ సాధించి ఆంధ్రప్రదేశ్‌లో మరో గొప్ప సంచలన పాలన నమోదుకాబోతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరు చంద్రమౌళి నగర్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉగాది వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు. ఆమె స్వయంగా అందరికీ ఉగాది పచ్చడి పంచి పెట్టారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఈ ఉగాది పండుగ పేదల గొప్ప భవిష్యత్తుకు పునాది కానున్నదని చెప్పారు. ఉగాది పండుగ షడ్రుచుల సమ్మేళనం అయితే.. జగనన్న పాలన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలు, అగ్రవర్ణ పేదలు.. ఇలా షడ్వర్గాల సమ్మేళనం అని పేర్కొన్నారు. వీరందరికీ గొప్ప సంక్షేమం మళ్లీ అందాలంటే వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని గెలిపించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఇది క్రోధి నామ సంవత్సరం అని, పేదలంతా తమకు వ్యతిరేకంగా పెత్తందారుల కొమ్ము కాస్తున్న రాజకీయ పార్టీలపై ఆగ్రహం ప్రకటించబోతున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో పెత్తందారుల పార్టీలను ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించబోతున్నారని వెల్లడించారు. పేదలు, మహిళల అండతో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

**రాష్ట్రంలో గణనీయమైన అభివృద్ధి**

గడిచిన అయిదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపట్టిన చర్యలు రానున్న అయిదేళ్లలో సత్ఫలితాలు ఇస్తాయని, రాష్ట్రంలో నాలుగు పోర్టుల నిర్మాణం పూర్తయి నౌకా వాణిజ్యం ప్రారంభమై గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని మంత్రి రజిని వివరించారు. ఆర్థికంగా రాష్ట్రం ఉన్నత స్థానంలో నిలుస్తుందన్నారు. రానున్న అయిదేళ్లలో అనేక పరిశ్రమలు ప్రారంభమ వుతాయని, లక్షలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. 2029 ఎన్నికల నాటికి రాష్ట్రం దేశంలోనే తిరుగులేని శక్తిగా రూపొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉగాది వేడుకల్లో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కమిటీ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ దెబ్బకు పారిపోతున్న కాంట్రాక్టర్లు : డాక్టర్ పెమ్మసాని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



'చంద్రబాబు-జగన్ పాలనలో ఉన్న వ్యత్యాసం ఒకసారి గుర్తు చేసుకోండి. చంద్రబాబు పోలవరం పనులు 72% పూర్తి చేస్తే, బిల్లులు ఇవ్వలేని జగన్ దెబ్బకు కాంట్రాక్టర్లు ఇప్పుడు పారిపోతున్నారు.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెదకాకాని మండలంలో డాక్టర్ పెమ్మసాని మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తొలుత రోడ్ షో నిర్వహించిన తక్కెళ్ళపాడు గ్రామంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో వేసిన రోడ్లన్నీ టిడిపి హయాంలో వేసినవేనని, జగన్ వచ్చాక రోడ్లు వేయాలన్న కనీస ఆలోచన కూడా వైసీపీ ప్రభుత్వం చేయలేదని పెమ్మసాని విమర్శించారు. పోలవరం పనులకు జగన్ నియమించిన కాంట్రాక్టర్లు ఎందుకు పారిపోతున్నారో చెప్పగల ధైర్యం ఉందా అని ఈ ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. టిడిపి హయాంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రానికి 11 లక్షల ఇల్లు అమలయ్యేలా చూసిన ఏకైక రాష్ట్రం దేశంలో ఏపీ మాత్రమేనని ఆయన గర్వంగా చెప్పారు. గడిచిన ఐదేళ్లలో జలజీవన్ మిషన్ కింద రాష్ట్రాన్ని కేటాయించిన నిధుల్లో కేవలం కడప జిల్లాకు మాత్రమే 100% ఉపయోగించారని, గుంటూరు జిల్లాకు 30 శాతం కంటే తక్కువ నిధులు ఉపయోగించడం వల్ల ఫలితం లేకుండా పోయిందని పెమ్మసాని వివరించారు. ఇలాంటి నాయకుడు, పార్టీని రాబోయే ఎన్నికల్లో దరిదాపుల్లో కనిపించకుండా ప్రజలు ఓటింగ్ చేయాలని పెమ్మసాని విజ్ఞప్తి చేశారు. అనంతరం పొన్నూరు నియోజకవర్గ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర మాట్లాడుతూ ప్రజలకు మేలు జరగాలన్న రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్న టిడిపి-జనసేన-బిజెపి కూటమి ప్రభుత్వం రావాలని తెలిపారు. ప్రజలంతా పరిస్థితులను గమనిస్తూ సైకిల్ గుర్తుకే ఓటు వేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వెంకట కృష్ణాపురం పర్యటనలో పెమ్మసాని పనికిమాలిన మద్యం బ్రాండ్లు తయారు చేయడానికి జగన్ కు టైం ఉంది కానీ, ప్రజలకు మంచినీళ్లు ఇవ్వటానికి ఆతనకు టైం లేదు. గ్రామాల్లో నివసించే సామాన్యులకు తెలిసిన నీటి సమస్య ఒక సీఎం అయ్యుండి జగన్ కు తెలియకపోవడం విడ్డూరంగా ఉంది. ఇంట్లో నుంచి కనీసం బయటకు రాని ఈ సీఎంకు ప్రజా సమస్యలు ఎలా పడతాయి? ఈ క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు తమ క్రోధాన్ని జగన్ ప్రభుత్వంపై చూపాలి. ఇతర దేశాల్లో తెలుగువారి ఖ్యాతిని ఇనబడింపజేసిన వారిలో నేనూ ఒకరిని, రానున్న రోజుల్లో గుంటూరు ఖ్యాతిని రాష్ట్ర సరిహద్దులు దాటేవరకు తెలిపేలా పనిచేస్తాను.' అని పెమ్మసాని ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు. అలాగే ధూళిపాళ్ల మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో 10-12 అడుగుల పైపులు కలపడం కూడా చేతకాని నాయకులు నియోజకవర్గంలో ఉన్నారని, రు. 2.70 కోట్ల నిధులతో తమ ప్రభుత్వంలో ప్రారంభించిన పనులను తామే పూర్తి చేసి నీళ్లు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ జర్నసేన సమన్వయకర్త వడ్రాణ మార్కండేయులు, పెదకాకాని మండల జనసేన అధ్యక్షుడు వెంకట్రావు తదితర టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నందిగామలో గల్లీకో క్రికెట్ బెట్టింగ్ మాఫియా..

(మొదటి పేజీ తరువాయి)

అభిమాని ప్రత్యక్షంగా చూడగలుగుతున్నాడు. క్రికెట్ అభిమానుల అభిమానాన్ని అడ్డుపెట్టుకొని ఈజీ మనకి అలవాటు పడిన కొందరు వ్యక్తులు గతంలో ప్రత్యక్ష బెట్టింగులు జరపగా నేడు ఆన్లైన్ బెట్టింగ్లకు తెర లేపారు. సదురు ఆన్లైన్ బెట్టింగ్ల వలన బెట్టింగ్ చేసేవారు, నిర్వహించేవారు ఎక్కడివారే అక్కడే తమ తమ ఇళ్లల్లో ఉండి ఈ ఆన్లైన్ బెట్టింగ్లను నిర్వహించటం కొసమెరుపు. ఈ ఆన్లైన్ బెట్టింగ్ల వలన కొన్ని కొన్ని కుటుంబాలు సర్వనాశనం అవుతున్నట్టుగా సమాచారం. హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో ఆనంద్ అనే ఒక సాధారణ వ్యక్తి ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడి చేసిన అప్పులకు తాళలేక భార్యాబిడ్డలను హత్యగావించి తను ఆత్మహత్య చేసుకున్న వైనం సోమవారం నాడు ప్రసారమాధ్యమాలలో హల్చల్ చేసింది. ఎవరైనా అత్యాశకుపై ఈ ఆన్లైన్ బెట్టింగ్ లో పాల్గొని సరైన సమయంలో డబ్బులు చెల్లించకపోతే ఇక ఈ ఆన్లైన్ నిర్వాహకులు ఆగడాలకు అంతే ఉండదు. బెట్టింగ్ పాల్పడిన వ్యక్తి ఇంటి వద్దకు వెళ్లి నిర్వాహకులు రౌడీషను కిలాయించడంతోపాటు ఇంట్లో సామానులు చేతిలో ఉన్న సెల్ ఫోన్లు కూడా లాక్కొచ్చిన సందర్భాలు నందిగామలో అనేకంగా ఉన్నాయని సమాచారం. గత మూడు సంవత్సరాల క్రితం డివిఆర్ కాలనీకి చెందిన ఒక సాధారణ వ్యక్తి ఆన్లైన్ బెట్టింగ్ పాల్పడి ఆత్మహత్య చేసుకున్న వైనం, అదేవిధంగా ప్రముఖ కళాశాలలో పనిచేస్తున్న చిరుద్యోగి కుమారుడు కూడా ఆన్లైన్ బెట్టింగ్లు పాల్పడి బలవన్మరణానికి పాల్పడిన విషయం ఇంకా పాఠకుల మెదిలో మెలుగుతూనే ఉంది. ఇలా బెట్టింగులకు బలైన కుటుంబాలు ఇంకా అనేకం ఉన్నట్టు బోగట్ట. గతంలో బెట్టింగ్లో పాల్పడి చెరసాలకు వెళ్లిన వ్యక్తులే మరల ఈ ఆన్లైన్ బెట్టింగులు నిర్వహిస్తున్నట్టు విశ్వసనీయమైన సమాచారం. సంబంధిత అధికారులు ఈ బెట్టింగ్ రాయుళ్లపై నిఘా పెట్టి వారి చర్యలను అడ్డుకోవాలని నందిగామ పట్టణ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు..

# కారంపూడిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యాలయం ప్రారంభం



కారంపూడి మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కారంపూడి పట్టణ కార్యాలయాన్ని మంగళ వారం ఎంపీపి బొమ్మిన. సావిత్రి అల్లయ్య, సర్పం చ్ రామావత్. ప్రమీలబాయి తేజానాయక్, దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొమ్ము. చంద్రశేఖర్, పల్నా డు జిల్లా వాక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్. అక్బర్ జానీ భాషా, జడ్పీటీసీ షఫీ మంగళవారం ప్రారంభిం చారు. స్థానిక స్టేట్ బ్యాంకు సెంటర్ నందు వాక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్. అక్బర్ జానీ భాషా కు సంబంధించిన గృహంలో నూతన పట్టణ వైసీపీ కార్యాలయా న్ని ప్రారంభించారు. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తల సమావేశాలు తదితర పార్టీకి సంబంధించిన సమస్యలు చర్చించుకునేందుకు వీలుగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వైసీపీ నాయకులు తెలిపారు. కార్యాలయాన్ని ప్రారం భించిన అనంతరం పట్టణ కార్యకర్తల సమావేశం కూడా జరిగింది. ఈ సమావేశంలో రానున్న ఎన్ని కలలో పార్టీ కార్యకర్తలు చేపట్టవలసిన ప్రచార కార్యక్రమల షెడ్యూల్ ను కూడా ఈ సందర్భంగా చర్చించుకొని ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో వైఎస్ఆర్సీపీ నాయకులు పాతూరి. రామి రెడ్డి, మిరియాల ఎంపీటీసీ కొమ్మిరెడ్డి. ఎర్రగురు వారెడ్డి, కోమెర. పిచ్చయ్య, వేముల. లింగయ్య, పల్నాడు జిల్లా బీసీ నాయకులు బొంకూరి. నాగేశ్వరరావు, మైనారిటీ నాయకులు షేక్. మీరా, గుండా. శ్రీను, సురే. అంకారావు, కారాలపాటి. సుబ్బారావు, చెన్నకేశవ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చల్లా. ప్రసాద్, సురే. సుబ్రహ్మణ్యం, కాలే. రాంబాబు, మర్రి. శేషయ్య, జొన్నలగడ్డ. శ్రీను, యాసిన్, అంజి, రిటైర్డ్ వి.ఆర్. ఓ పలిశెట్టి. కోటేశ్వరరావు, చింతల. శ్రీనివాసరావు, కలవల. మణి, మస్తాన్ జానీ, షేక్. షాబీర్ తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు సాహితీ సౌరభం పంచాంగ శ్రవణం



తెనాలి, మేజర్ న్యూస్: తెలుగు సాహితీ సౌరభం వేదిక వ్యవస్థాపక అధ్యక్షుల మోదుకూరు రాధాకృష్ణశర్మ చే పంచాంగ శ్రవణం శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన పినపాడు నందు మంగళవారం నిర్వహించబడినది. సిద్ధాం తి మోదుకూరు రాధాకృష్ణశర్మ తెలుగు సంవత్సరాది పర్వదినాన పంచాంగ శ్రవణం ప్రాముఖ్యతను హృద్యంగా వివరించారు. ఆహూతులు అడిగిన వారి వారి రాశుల ప్రత్యేక ఫలితాలను కూడా వివరించారు. అనంతరం షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడివితరణ జరిగింది. షడ్రుచుల ప్రాముఖ్యతను వైజ్ఞాని కంగా వాటి వాటిఫలితాలను శర్మ వివరించారు.

# స్థానిక సమస్యలే మా ఎజెండా

తుళ్లూరు మేజర్ న్యూస్ : అమరావతి రాజధాని లో ఎన్నో పేరుకుపోయిన సమస్యలను గత పది సంవత్సరాలుగా తెలుగుదేశం వైసిపి ,పార్టీలు పట్టించుకోకుండా ఈ నియోజకవర్గ ప్రజలను మోసం చేశాయని అదే ఎజెండాతో ఎన్నికల శంఖా రావాన్ని పూరిస్తున్నానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిలకా విజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవా రం రాజధాని అమరావతిలో కొలువై ఉన్న వెంక టేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచిన అనంతరం ఉగాది పండుగ రోజున ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిలకా విజయ్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పా టైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ రాష్ట్ర విభజన తరువాత అమరావతి నిర్మాణం ఏర్పాటు అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ,ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు తాడికొండ నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు పాతుకుపోయాయని గడిచిన 10 ఏళ్లలో తెలుగు దేశం వైసిపి పార్టీలు ఈ నియోజకవర్గ ప్రజలను నిరంతరం మోసం చేశాయని ఆరోపించారు అసైన్ రైతుల సమస్యలు పేదలకు అమరావతి పెన్షన్



తదితర ఎన్నో సమస్యలు పట్ల అధికార పార్టీ నేతలకు చిత్తశుద్ధి లేదని అన్నారు నేటికీ అమరావతి పై ఒకే నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఏకైక రాజధానిగా అమరావతి ఉంటుందని పునరుద్ఘాటించారు అదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎన్నికల మేనిఫెస్టోలో పోలవరం అమరావతి నిర్మాణాలు ప్రధాన హామీలుగా ఉన్నాయన్నారు వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పేదల బడుగు బలహీన వర్గాల పక్షాన అండగా నిలుస్తుందని తెలిపారు కరోనా కష్టకాలంలో తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జిగా పేదలకు బాసటగా నిలిచామన్నారు. పేద ప్రజలకు సేవ చేయటమే కాంగ్రెస్ పార్టీ యొక్క సిద్ధాంతమని అన్నారు రాజ్యాంగం మారుస్తామంటున్న బిజె పితో అధికార ప్రతిపక్ష పార్టీల మిత్ర బంధం పై ప్రజలు ఆలోచన చేయాలని , పేదల పక్షాన ఎల్లప్పుడూ పనిచేసేది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని చిలక విజయ్ కుమార్ నియోజకవర్గం ప్రజలకు పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో అమరావతి నగర అధ్యక్షులు కొమ్మినేని సురేష్ బాబు తుళ్లూరు మండల అధ్యక్షులు బొర్రా రవిచంద్ర తాడికొండ మండల అధ్యక్షులు షేక్ లియా కట్ అలీ మేడికొండూరు మండల అధ్యక్షులు కోట గోపాలకృష్ణ ఫిరంగిపురం మండల అధ్యక్షులు వెరిజర్ల జై రావు తుళ్లూరు మండల మాజీ అధ్యక్షులు అడుసుమల్లి శ్రీనివాస్ తాడికొండ మండలం మాజీ అధ్యక్షులు షేక్ షరీఫ్ తాడికొండ ఉద్దండరాయన పాలెం లామ్ బేజాత్ పురం గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల పాలిట కల్పవల్లి పోలేరమ్మతల్లి



గుంటూరు జిల్లా నేటి దినపత్రి క సూర్య బ్యూరో : భక్తుల పాలిట కల్పవల్లి, కోరిన కోర్కె లు తీర్చే కరుణామయి పోలేర మ్మ తల్లి అని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు వెస్ట్ నియోజ కవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరు అమరా వతి రోడ్డు 49 వ డివిజన్‌లోని కొండయ్య కాలనీ ఒకటో లైనులో ఉన్న శ్రీలక్ష్మీ పోలేర మ్మ తల్లి వారి దేవస్థానం మూడో వార్షికోత్సవం సంద ర్భంగా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మంగళవారం మంత్రి రజిని ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం కమిటీ సభ్యులకు తెలుగు వారి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలేరమ్మ తల్లి మహిమ గల అమ్మవారని, భక్తులు నిండు విశ్వాసంతో, పవిత్ర హృదయంతో పూజలు చేస్తే, తప్పకుండా వారికి మంచి జరుగుతుందని తెలిపారు. అమ్మ వారి చల్లని ఆశీస్సులతో ఈ ఏడాది అందరికీ మంచి జరగాలని కోరుకుం టున్నానన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రజక ఐక్య సంఘాల వేదిక అధ్యక్షుడు పాతపాటి అంజిబాబు, స్థానిక కార్పొరేటర్ బోడపాటి ఉషా కిషోర్, 31వ డివిజన్ కార్పొరేటర్ అందుగుల సంతోష్, 44వ డివిజన్ నాయకులు వంగల వలివీరారెడ్డి, అన్నదానం సత్రం డైరెక్టర్ షాన్ రవీందర్, పార్టీ నాయ కులు పోకల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు అరవింద్, సత్య, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.

# తెలుగుదేశం పార్టీలోకి భారీ చేరికలు : బ్రహ్మారెడ్డి



మాచర్ల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీలోకి భారీ చేరికలు జరిగినట్లు మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయ కులు ఎనుమల కేశవరెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని కృష్ణ బలిజ కాలనీకి చెందిన 30 ఎస్సీ కుటుంబాలు, మాచర్ల మండలం కొత్తపల్లి 30 ఎస్సీ కుటుంబాలు వారు పట్టణంలోని నాలుగో వార్డుకు చెందిన 10 కుటుంబా లు బం డారు భాస్కర రావు నేతృత్వంలో పట్టడానికి చెందిన 15 బిసి కుటుం బాలు, అంజి రెడ్డి ఆధ్వర్యంలో వెల్దుర్తి మండలం గంగలకుంట గ్రామా నికి చెందిన 10 కుటుంబాలు బ్రహ్మారెడ్డి సమ క్షంలో వైసీపీ పార్టీని విడి టిడిపిలో చేరినట్లు తెలిపారు. వీరం దరికీ బ్రహ్మారెడ్డి పార్టీ కండు వాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతూ ఉందని అరాచక పాలన నుండి ప్రజలను విముక్తి చేసేం దుకు యువత మహిళలు పెద్ద ఎత్తున తరలిరా వాలని పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించాయని ఆరోపించారు. టిడిపి హయంలో ఉచితంగా ఇసుక అందజేసి భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవించే వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పించడం జరిగిందని అన్నారు. ఇసుక దోపిడీ ప్రారంభించి భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవించే వేలాదిమంది కార్మికులను రోడ్డున పడేసిన ఘనత వైసీపీకె దక్కిందన్నారు. రాష్ట్రంలో వైసిపి దాడుల్లో గాయపడిన వారే ఆయా పోలీస్ స్టేషన్లలో బాధితులుగా మిగులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో సామాజిక పింఛన్లకు సంబంధించిన నిధులను ఖజానాలో అందుబాటులో ఉంచకుండా తన అనుచరులకు చేయని పనులకు సైతం ముందుగానే వేలాది కోట్ల రూపాయల నిధులు బిల్లులు చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# మహిమాన్వితం నిదానంపాటి అమ్మవారి చరితం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సాక్షాత్తూ పార్వతీ దేవి అవతారమైన నిదానంపాటి శ్రీలక్ష్మీదేవి అమ్మవారు ఎంతో మహిమాన్వితురాలని, ఆమెను పూజిస్తే సంతాన భాగ్యంతో పాటు, సకల సంపదలు ఒనగూరుతాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, గుంటూరు వెస్ట్ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరు నల్లకుంట 12వ లైనులో ఉన్న త్రిశక్తి నిదా నంపాటి అమ్మవారి ఆలయంలో ఉత్సవాలకు మంత్రి రజిని హాజరయ్యారు. ఈ ఆలయంలో ప్రతి ఏడాది ఉగాది నాడు కలశ పూజ నిర్వహిస్తారు. అందులో భాగంగా మంగళవారం 101 మంది మహిళలు కలశాలు నెత్తిన పెట్టుకుని నల్లకుంట ప్రధాన వీధుల్లో ఊరేగింపు జరిపారు. అనంతరం ఆలయానికి చేరుకున్నారు. ఈ ఉత్సవాలకు హాజరైన మంత్రి రజిని కొబ్బరికా య కొట్టి కలశాలతో అమ్మవారికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో 700 ఏళ్ల క్రితం మానవరూపంలో జన్మించిన నిదానంపాటి అమ్మవారు భక్తుల కొంగుబం గారమని, ఆమెను పూజిస్తే తప్పకుండా శుభాలు కలుగుతాయని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు ప్రారంభించిన ఏపీవో వెంకటేశ్వర్లు



రాజుపాలెం మేజర్ న్యూస్: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పనులు ఏపీవో వెంకటేశ్వర్లు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది, సగటు వేతనం 272 నుండి 300 రూపాయలకు పెంచడం జరిగిందని అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కూడా ఉపాధి హామీ పనులు ప్రారంభించడం జరిగిందని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉదయాన్నే పనికి హాజరు కావలసినదిగా ఉపాధి హామీ కూలీలకు ఏపీవో వెంకటేశ్వర్లు తెలిపారు, పని జరిగే ప్రాంతంలో వాటర్ మరియు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచనలు చేయడం జరిగింది. మండలంలో వ్యవసాయ పనులు తగ్గుముఖం పట్టడంతో ఇకనుండి అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా సాగుతాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు ఎస్కే అల్లాబక్షు, నాగార్జున, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, ఉపాధి హామీ మెట్లు మరియు కూలీలు పాల్గొనడం జరిగినది.

# కొందరి అవినీతి వల్లే నీటి సమస్య



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'కేవలం అవినీతి అధికారులు, నాయకులు చేసిన కక్కుర్తి వలన గుంటూరు కార్పోరేషన్ పరిధిలో నీటి సమస్య తలెత్తింది. ఎన్నికలు పూర్తి కాగానే ఒక్కొక్కరి భాగోతం బయటపెడతాను, నీటి సమస్య పరిష్కరిస్తాను.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. పెదకాకాని మండలం ఎన్నికల ప్రచారంలో భాగంగా డాక్టర్ పెమ్మసాని తక్కెళ్ళపాడు, వెంకట కృష్ణాపురం, ఉప్పలపాడు, నంబూరు తదితర గ్రామాలలో పొన్నూరు నియోజకవర్గ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర గారితో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా పెమ్మసాని గారు మాట్లాడుతూ ఉప్పలపాడులో సహకరిస్తున్న కార్యకర్తలను, ప్రజలను చూస్తుంటే అసలు ఈ గ్రామంలో వైసీపీ కార్యకర్తలు ఉండే పరిస్థితి లేదనిపిస్తుంది అని తెలిపారు. పాదయాత్రకు వచ్చిన జగన్ ఎన్నో హామీలు ఇచ్చి వెళ్లారే తప్ప, ఐదేళ్లుగా జనం మొహం చూడడం మానేశారని ఎద్దేవా చేశారు. ఆయనేమో ఏసీ బస్సులో తిరుగుతూ, ప్రజల్ని అవస్థల పాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉప్పలపాడు గ్రామం నుంచి పలువురు వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరారు. టిడిపిలో చేరిన వారికి డాక్టర్ పెమ్మసాని, దూలిపాళ్ల పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ధూళిపాళ్ల మాట్లాడుతూ గ్రామంలో వేసిన ప్రతి రోడ్డు టిడిపి హయాంలో వేసిందే తప్ప ప్రస్తుత ప్రభుత్వం హయాంలో ఒక్క రోడ్డు కూడా నిర్మింపబడలేదని తెలిపారు. నీళ్లు ఇవ్వలేక సర్పంచ్, అధికారులు తిప్పలు పడుతున్నారని, నాలుగేళ్ల పది నెలలుగా చేయని నీటి సరఫరా కార్యక్రమాన్ని ఎన్నికల ముందు హడావుడిగా ప్రారంభోత్సవం చేశారని ఎద్దేవా చేశారు. గుంటూరు ఛానల్ కు నిధులు సేకరించిందని జగన్ ప్రభుత్వం వచ్చాక తనకు నచ్చిన సంస్థకు కాంట్రాక్టులు కట్టబెట్టారని ఇప్పుడు రద్దుకు సిద్ధంగా ఉన్న పరిస్థితులు చూసి కూడా జగన్ స్పందించడం లేదన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తాం



పెదకాకాని మేజర్ న్యూస్ : చంద్రబాబు నాయుడు దూరదృష్టితో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపి రాష్ట్రాన్ని పూర్వ వైభవాన్ని తీసుకువస్తామని గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చంద్రశేఖర రావు పొన్నూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధూళిపాల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు మంగళవారం పెదకాకాని మండలం తక్కెళ్ళపాడు, వెంకటకృష్ణాపురం, ఉప్పలపాడు, గోళ్లమూడి, నంబూరు గ్రామలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలతో కార్నర్ మీటింగ్ మరియు రోడ్ షోల్లో పాల్గొన్న టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి విజయమే లక్ష్యంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వడ్రానం మార్కండేయ బాబు తాళ్ళ వెంకటేష్ యాదవ్ ఉగ్గిరాల సీతారామయ్య ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన్నారు. ఈ కార్నర్ మరియు రోడ్ షో సందర్భంగా ప్రజల ఉద్దేశించి ఉమ్మడి అభ్యర్థులుపెమ్మసాని చంద్రశేఖర్, నరేంద్రకుమార్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశంపార్టీ అధికారంలో వున్నప్పుడు డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ పథకం కింద 5లక్షల రూపాయలు వరకు పరిమితి వుండేది దానిని ఇప్పటి ప్రభుత్వం 3 లక్షల రూపాయలకు తగ్గించిందన్నారు గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన అభయహస్తం పథకం ఇప్పుడు ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి గారు నిర్వీర్యం చేశారన్నారు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు దుల్హన్ పథకం కింద ఎటువంటి ఆంక్షలు లేకుండా 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారని ఇప్పుడు ఈ ప్రభుత్వం దానిని లక్ష రూపాయలకు పెంచామని చెప్పి 10వ తరగతి ఉత్తీర్ణత అయితేనే పథకం వర్తిస్తుందని ఆంక్షలు విధించారు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. మహిళలకు మహాశక్తి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఇస్తామని మహిళలకు తెలియజేశారు వెంకటకృష్ణాపురం, ఉప్పలపాడు గ్రామాలలో వున్న ప్రజలకు శాశ్వతంగా మంచి నీళ్లు అందేటట్లు తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి ఇస్తామని హామీ ఇచ్చారు నంబూరు, పెదకాకాని, గోళ్లమూడి, ఉప్పలపాడు, వెంకటకృష్ణ పురం గ్రామలలో వున్న పంట పొలాలకు గత ప్రభుత్వంలో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంట పొలాలకు నీరు అందించాలి అని పని మొదలుపెట్టగా ఈ ప్రభుత్వ వచ్చినాక ఇంతవరకు పని పూర్తి చేయలేదని తెలుగుదేశం ప్రభుత్వ అధికారులు రాంగానే లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేసి పంట పొలాలకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు ప్రధాన రహదారి నుంచి గ్రామాల మధ్య వున్న ప్రధాన రహదారులు వేయిస్తామని గ్రామాలలో వున్న సైడ్ కాలనీలో నిర్మిస్తామని అన్నారు పెదకాకాని మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఉప్పలపాడు గ్రామం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చెన్నుపాటి కళ్యాణ్ %రాజు% నెంబర్ త్రిమన్ కమిటీ నెంబర్ చెన్నపాటి శివకుమారి వైసీపీ సచివాలయం కన్వీనర్, చలి చీమల రమాదేవి 3వ వార్డు నెంబర్ చలిచిమల శివాయని, చలిచిమల అశోక్, చలిచిమల భాగ్యలక్ష్మి, చలిచి మల విజయ, గోగినేని నాగమణి 4 వ నెంబర్ షేక్ మస్తాన్ బి దానబో యిన అను రాధ, ఆర్యాదుల నాగ రాజ కుమారి, షేక్ హుస్సేన్ మ్మ %% సంధ్యారాణి, పచ్చగాళ్ల రాం బాబు పచ్చగాళ్ల సునీత రాగాంట్ల రవి పచ్చిగాళ్ల జోసప్ప, సత్తెనపల్లి రాంబాబు షేక్ మస్తాన్ వలి, మల్ల వరపు మరియ బాబు, పచ్చిగాళ్ల జోసప్ తంబీ, మల్లవరపు మనోహర్, పత్రా బాల మన్నెయ్య గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం, జనసేన బీజేపీ పార్టీ ల ఉమ్మడి అభ్యర్థి శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్ , పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన బీజేపీ పార్టీ ల ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పొన్నూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త శ్రీ మార్కొండేయులు బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పలు వురు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పెమ్మసాని చంద్రశేఖర్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గెలుపుకు శక్తి వంచన లేకుండా పనిచేసి భారీ మెజార్టీతో గెలిచే విధంగా తమ వంతు సహకా రాన్ని అందిస్తామని తెలియజేశారు...ఈ కార్యక్ర మంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వీరేళ్ళ వెంకటేశ్వరరావు బీజేపీ నాయ కులు లక్ష్మారెడ్డి ,పెద్ది సాంబశివరావు , చెన్నుపాటి సాంబశివరావు, పెద్ది అప్పాజీ గ్రామం పార్టీ అధ్యక్షులు మైలా సుబ్బారావు, గ్రామం సర్పంచ్ కర్నాటి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ దుద్దికూరి భూషిబాబు,ఎంపీటీసీ మోపర్తి శ్రీనివాసరావు కొర్రపాటి సాంబశివరావు, కాసుల హరిబాబు, దం తాల శ్రీనివాసరావు పెద్ది కృష్ణ, మానుకొండ రామకృష్ణ, చెన్నుపాటి శ్రీకాంత్, తాడిగిరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# వాలంటీర్లకు తెదేపా, చంద్రబాబు ఎప్పుడూ వ్యతిరేకం కాదు



వినుకొండ మేజర్ న్యూస్: వాలంటీర్లకు తెలుగుదేశం, చంద్రబాబు ఎప్పుడూ వ్యతిరేకం కాదన్నారు ఆ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు. కూటమి ప్రభుత్వం రాగానే వారికి నెలకు 10 వేల రూపాయల గౌరవం వేతనం అందిస్తామన్న చంద్రబాబు ప్రకటనే అందుకు మరో నిదర్శనం అన్నారు జీవీ. వినుకొండ మండలం ఉమ్మడివరం, పిట్టంబం డలో జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం పథకాలను ప్రజలకు వివరించి తనను బలపరచాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడిన జీవీ తెలుగుదేశం పార్టీ మొదట్నుంచీ కూడా ఎప్పుడూ వాలంటీర్ల వ్యవస్థకు వ్యతిరే కం కాదన్నారు. ఆ ముసుగులో చేస్తున్న రాజకీయాలపైనే తాము విబే ధించా మన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అనేక సందర్భాల్లో తాము వచ్చాక కూడా వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని ఇచ్చిన హామీని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారితో వెట్టి చాకిరీ చేయించు కోవ డం, స్వార్థ రాజకీయ ప్రయోజనాలు చూసుకోవడం తప్ప జగన్ రెడ్డి ఎప్పుడూ వారి గౌరవ వేతనం పెంపు, ఇతర సౌకర్యాలు, సంక్షేమం గురించి ఆలోచిం చిన పాపాన పోలేదని చురకలు వేశారు. ఇప్పుడు కూడా వాలంటీర్లు ఎవరూ వైకాపా మాయలో పడి రాజీనామాలు చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు రాష్ట్రంలో కష్టం వాలంటీర్లది, ఫలితం జగన్మోహన్‌రెడ్డిది అన్నట్లుగా మారిందని ఎద్దేవా చేశారు. ఇంటింటికీ తిరిగి ప్రజలకు కావాల్సినవన్నీ చేసి పెట్టేది వాలంటీర్లైతే ఆ క్రెడిట్ అంతా తమ ఖాతాలో వేసుకుంటున్న జగన్ మాత్రం వారి బాగోగు లు ఎప్పుడూ పట్టించుకోలేదన్నారు. 5 ఏళ్లుగా నెలకు 5వేల రూపాయలతోనే వెట్టిచాకిరీ చేయిస్తున్నారని, చంద్రబాబు రాగానే వారి కష్టాలు తీరతాయన్నారు. చివరిగా త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లేసి చంద్రబాబు ను ముఖ్యమంత్రిని చేయాలని జీవీ, మక్కెన అందరికీ విజ్ఞప్తి చేశారు. ప్రజల కష్టాలు తీరే రోజు దగ్గరలోనే ఉందని, అప్పటివరకు ఓపిక పట్టాలని సూచించారు.

# తెలుగుదేశం గెలుపు చారిత్రాత్మక అవసరం - తెనాలి శ్రావణ్ కుమార్




తుళ్లూరు మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీ గెలుపు చారిత్రాత్మక అవసరమని తాడికొండ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు మంగళవారం తుళ్లూరు మండలం నేలపాడు అయినవోలు గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రచార రథం ద్వారా తిరిగి ప్రజలను ఓట్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమరావతి ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ గెలుపు చారిత్రాత్మక అవసరం అని అన్నారు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి చెందాలంటే రాజధానిగా ఈ ప్రాంతం వీరా జిల్లుతూ ఉండాల్సిన అవసరం ఉందన్నారు కుల మత ప్రాం తాల గా చిచ్చుపెట్టి ఓట్లు దండుకునే ప్రయత్నాన్ని ప్రజలు గమనించాలన్నారు బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎంతో కృషి చేస్తుందని చెప్పారు అమరావతి అభివృద్ధి కోసం తెలుగుదేశం జనసేన బిజెపి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దనేకుల వెంకట సుబ్బారావు తెలుగు యువత ఉపాధ్యక్షుడు పుట్టి రామచంద్రరావు బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య జనసేన మండల పార్టీ అధ్యక్షుడు ఎర్ర గోపి నాగరాజు దాసరి రంగారావ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రవి వెంకటరెడ్డి తరిగోపుల సాంబశివరావు కోకిల చిలక బసవయ్య మహిళా నేతలు మైనేని గిరిజ నేలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పొన్నం నాగమల్లేశ్వరరావు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు జనసేన బిజెపి నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఉగాది వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి "కన్నా"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: డి.ఎన్.ఆర్ ఫౌండేషన్–సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ వేడుకల్లో ముఖ్య అతిథిగా కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్తెనపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రావణం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రావణాన్ని పూజారి చల్లా శ్రీనివాసరావు వినిపించారు. అనంతరం ఉగాది పచ్చడిని అందరికి అందజేశారు. ఉగాది పండుగ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ సత్తెనపల్లి నియోజకవర్గ ప్రజలందరికి శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసారు. కాగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ( 1982) నుంచి పార్టీలో పని చేస్తున్న సీనియర్ నాయకులు, కార్యకర్తల సేవలను కొనియాడుతూ, వారికి గుర్తింపుగా సన్మానించారు. కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆకలి, పేదరికం లేని రాష్ట్రమే చంద్రబాబు స్వప్నం: జీవీ ఆంజనేయులు




వినుకొండ మేజర్ న్యూస్: ఆకలి, పేదరికం లేని రాష్ట్రమే చంద్రబాబు స్వప్నమన్నారు తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అన్నారు. ఆ దిశగానే అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి బాధలు తీర్చుతూ, సూపర్‌సిక్స్ పథకాల ద్వారా అన్నివర్గాలను సాధికారిత వైపు నడిపించాలనే తమ అధినేత లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా పేదలకు మూడు పూటల ఆకలి తీర్చిన అన్నక్యాంటీన్లు మళ్లీ రావాలన్నా, ఆగిపోయిన నవ్యాంధ్ర అభివృద్ధి రథం తిరిగి పట్టాలెక్కాలన్న ఆయనే మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలందరు ఎదురు చూస్తున్నారని తెలిపారు జీవీ. మంగళవారం వినుకొండ తెదేపా కార్యాలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఆ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు దంపతు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు జీవీ ఆంజనే యులు దంపతులు, మక్కెన మల్లికార్జునరావుకు వేదాశీర్వచనాలు అందజేశారు. పండితులు పంచాంగ పఠనం చేశారు. అనంతరం కార్యకర్తల కు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడిన జీవీ ఆంజనేయులు గత ఎన్నికలకు ముందు పేదలకు పింఛను పెంచింది చంద్రబాబే అని, ఇప్పుడు మళ్లీ పెంచబోతున్నది కూడా చంద్రబాబే అని స్పష్టం చేశారు. ఈ విషయంలో జగన్ ప్రభుత్వం ఎన్ని అబద్ధాలు చెప్పినా, అభాండాలు ప్రచారం చేసినా నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు జీవీ. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ఉపాధి కల్పనలోనూ అందరికీ న్యాయం చేసింది తెలుగుదేశం ప్రభుత్వంలోనే అన్నారు. అందుకు పూర్తి విరుద్ధంగా మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ అంటూ అయిదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్న ముఖ్యమంత్రి జగన్ ఇప్పుడు ఆ పాపం తగిలే పూర్తి రాజకీయ నిరుద్యోగిగా మారబోతున్నారని ఎద్దేవా చేశారు జీవీ ఆంజనేయులు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ ఈ ఉగాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వేడుకల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నార్తులకి భోజనం ప్యాకెట్లు పంపిణీ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: అమ్మ చేయూత చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నార్తులకి భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ ,బస్టాండ్, తాలుకాసెంటర్ లోని అన్నార్తులకి అమ్మ చేయూత చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో దాత జి. హనుమంతరావు సహకారంతో భోజనం ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోగులపాడు సర్పంచ్ గుంజి విజయ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనే దృక్పథం కలిగి ఉండాలన్నారు. సంస్థ సభ్యులు సేవే పరమావధిగా ఎన్నో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ నిరుపేద కుటుంబాలను ఆదుకు ంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి, సభ్యులు గొట్టం వెంకటేష్, పిక్కిలి శివ, షేక్ చిన్న షరీఫ్, ప్రత్తిపాటి హరే కృష్ణ, పిల్లుట్ల గౌతం చరణ్, పిక్కిలి రత్తయ్య, పిల్లుట్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బెజగం రవి కుమార్‌కి కవి సామ్రాట్ విశ్వనాధ సత్యనారాయణ జీవిత సాపల్య పురస్కారం ప్రధానం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తనపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ నటులు బెజగం రవి కుమార్ కి విజయశ్రీ సంస్కృతిక సేవా సంస్థ విజయవాడ వారిచే ' శ్రీ కృష్ణ దేవరాయ నట కళారత్న, కవి సామ్రాట్ విశ్వనాధ సత్యనారాయణ జీవిత సాపల్య పురస్కారం ప్రధానం చేయడం జరిగింది. విజయవాడ నగరంలోని గాంధీ నగర్ వేనిగళ్ళ హనుమంతరాయ గ్రంధాలయం ప్రాంగణంలో విజయశ్రీ సాంస్కృతిక సేవా సంస్థ అధినేత బండారు నరసింహారావు ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో పౌరాణిక, రచయతలు, నృత్య కళా కారులు, వైద్యులు గాయకులు వివిధ రంగాలో వారిని సన్మానించి శ్రీ క్రోధి ఉగాది పురస్కారాలు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమమునకు విజయశ్రీ అధినేత బండారు నరసింహారావు, అద్వర్యంలో సీనియర్ సభ్యులు తటవర్తి సూర్యనారాయణ (విలాన్ బనియన్ మేనేజర్ )డాక్టర్ నూర్ (జనరల్ స్పెషలిస్ట్) వాస్తు సిధాంతి తల్లాపురెడ్డి శ్రీనివాస రెడ్డి, ముఖ్య అతిధి యోగా గురువు కొండలరావు హాజరయ్యారు. పౌరాణిక కళా కారుడు గుంటి పిచ్చెయ్య సత్తెనపల్లికి చెందిన బెజగం రవి కుమార్, నాట్యగురువు చిరంజీవి మధురిమ ఈ పురస్కారాలను స్వీకరించారు. మధురిమకు నంది పురస్కారం, బెజగం రవి కుమార్కి శ్రకృష్ణ దేవరాయలు నటకళారత్న పురాస్కారం ప్రధానం చేసారు. రవి కుమార్ కి సభ అతిధులు తలపాగా దండ జ్ఞాపికాలను ప్రధానం చేసారు. పెద్దలు పురస్కర గ్రహీతలను భవిష్యతులో మరిన్ని ప్రదర్శనలతో మరిన్ని పురస్కారాలను పొందాలని ప్రశాంశించారు. సత్తెనపల్లి లోని పలువురు కళాకారులు శ్రేయోభిలాషులు రవి కుమార్ ని అభినందనలు తెలిపారు.

# అమ్మా-నాన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు అమ్మ- నాన్న చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎం.వి రాఘవేంద్ర రావు ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తో ఉగాది పండుగ సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు, గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ కొత్త రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త రామకృష్ణ మాట్లాడుతూ...ఉగాది నామ సంవత్సరమున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయమని, అమ్మా-నాన్న చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎం వి రాఘవేంద్రరావు అభినందించారు. జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ్ కుమార్ మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జొన్నలగడ్డ విజయ్ కుమార్ మాట్లాడుతూ...అన్నదానం చేయటమంటే మనిషికి మనిషికి సాయం చేసుకున్నట్టే.. మాధవ్ సేవ మానవ సేవ ఆకలితో అలమటించే అభాగ్యులకు ఈ అన్నదాన కార్యక్రమం ఎంతో సాయం చేస్తుంది... ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు మోతుకూరి రాఘవేంద్రరావు ను అభినందించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు ఎం వి రాఘవేంద్రరావు (రాఘవ) మాట్లాడుతూ... ముందుగా అన్న దానం కార్యక్రమం నిర్వహించాలని ఆలోచ నతో నాంది పలుకుతు స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్‌లో నిర్వహించడం జరిగిందన్నా రు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ కొత్త రామకృష్ణ, జై భీమ్ భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయక ుమార్, సత్తెనపల్లి బుల్లి మెగాస్టార్ వల్లెం చెన్నకేశవ నాయుడు, మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంచులు మురళీకృష్ణ ,సిహెచ్ రాజేష్ , బొంతా శ్రీనివాసరావు, వనమా వెంకట శివ ప్రవీణ్ కుమార్, మోతుకూరి సాంబశివరావు, త్రిపుర మల్లు వాసు, కొండపల్లి నాగలింగం, మోతుకూరి జయరాజు నాయుడు, పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఉచిత కూలింగ్ వాటర్ పంపిణీ కార్యక్రమం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం ప్రతిరోజు కొనసాగుతుందని శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 23 న మొబైల్ ఉచిత కూలింగ్ మంచినీటి పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం ఎండలు చాలా తీవ్రంగా ఉండటంతో మాచర్ల మరియు, గ్రామాల ప్రజల యొక్క దాహార్తిని తీర్చేందుకు ముందుగానే ఈ ఉచిత మొబైల్ కూలింగ్ వాటర్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు గోవిందరెడ్డి తెలిపారు .ప్రతిరోజు స్వయంగా తానే మాచర్ల పట్టణంలోని వివిధ సెంటర్లలో వాహనాలను నిలిపి ఉన్నచోట ప్రజలకు యాచకులకు ,వృద్ధులకు ,అనాధలకు భోజన కార్యక్రమం తో పాటు ఈ ఉచిత మొబైల్ కూలింగ్ వాటర్ కార్యక్రమాన్ని ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఎక్కువగా నీటిని ఉపయోగించుకుంటున్నారని, మరికొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి ఎక్కువ చలివేంద్రాలని ప్రారంభిస్తే ప్రజలకు ఇంకా చాలా ఉపయోగకరంగా ఉంటుందని గోవిందరెడ్డి అన్నారు.

# మంచినీటి చలివేంద్రం ప్రారంభం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: ఉగాది సంధర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని వినాయకుని గుడివద్ద త్రిపురమల్లు శేషగిరిరావు ధ!ప రామతులశమ్మ ఛారిటిబుల్ తరుపున వారి కుమారులు మల్లేశ్వరావు, అంబరీష్ ఆర్ధిక సహకారంతో ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం వారిచే నిర్వహించుచున్న మంచినీటి చలివేంద్రం ప్రారంబించారు. ముఖ్య అతిధులుగా పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మద్దివెంకటేశ్వరావు, పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షులు చిల్లంచర్ల కళ్యాణ్‌ను శింగరమధుసూధనరావు సత్కరించారు. చలివేంద్ర సంఘ సభ్యులు కనమర్లపూడి సుబ్బారావు, కొత్తూరి విశ్వేశ్వరావు, చిలకల శ్రీనివాసరావు, నోముల రమణ, దేవరపల్లి మల్లేశ్వరావు, దేవరశెట్టి రవికుమార్ ,తొమ్మంద్రు సత్యనారాయణ, కాపుగంటి సుమంత్, దివ్వెలశ్రీనివాసరావు పాల్గొన్నారు.

# శ్రీ అడవి పేరంటాలమ్మ తల్లి తిరునాళ్ల



శావల్యాపురం మేజర్ న్యూస్: మండలంలోని బొందిలిపాలెం గ్రామం నందు శ్రీ అడవి పేరంటాలమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ,నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనీల్ కుమార్ యాదవ్ లు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారు ఆశీస్సులతో రానున్న కాలంలో వైసీపీ జెండా మరోసారి రెపరెపలా ఉండదని సీఎం జగన్ ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్ ఎమ్మెల్యేగా బొల్లా బ్రహ్మనాయుడులు మరోసారి ప్రమాణస్వీకారం చేసినట్లు ఆశ భావ వ్యక్తం చేశారు. వారి వెంట ఎంపీపీ సుహాసిని అనిల్, నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన దుర్గి సొసైటీ ప్రెసిడెంట్ కటకం రామారావు



దుర్గి,మేజర్ న్యూస్ : దుర్గి మండల సొసైటీ ప్రెసిడెంట్ వైసిపి పార్టీ నేత కటకం రామారావు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.పట్టణంలోని నర్రిశెట్టి కళ్యాణ మండపంలో ఉమ్మడి ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు.వీరిని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు వీరితోపాటు నరమాలపాడు గ్రామానికి చెందిన 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.

## క్రోసూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉగాది వేడుకలు



పెదకూరపాడు మేజర్ న్యూస్: క్రోసూరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉగాది సందర్భంగా పంచాంగ శ్రావణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పండగ సందర్భంగా వేద పండితులు పంచాంగాన్ని చదివి వినిపించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు దంపతులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ఏడాది వైయస్సార్సీపీకి బాగుంటుందని రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి కి గెలుపు ఖాయమని వేద పండితులు తెలిపారు.

## దుగ్గిరాల మండలంలో వైభవంగా ఉగాది వేడుకలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలోని గ్రామాలలో మంగళవారం పలు ఆలయాల్లో క్రోధినామ సంవత్సర ఉగాది వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు . స్వామివారికి విశేష అలంకరణలో జరిగాయి. తెల్లవారుజా మునుండే భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు. స్వామిని దర్శించుకుని దేశం సుభిక్షంగా ఉండాలని ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని పూజించారు .ఉగాది ప్రసాదాన్ని స్వీకరించారు. తదుపరి ఈ సంవత్సరం తన జీవితాలు ఎలా ఉంటాయో అని దేశ కాలమా న పరిస్థితిలను తెలుసుకోవడం కోసమే పంచాంగ శ్రవణాన్ని ఆలకించేందుకు శివాలయాల్లో భక్తులు. ప్రజలుబారులు తీరారు .గృహాల్లో స్వామివారిని పూజించి ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఉగాది ప్రసాదాన్ని స్వీకరించారు .దుగ్గిరాల గ్రామంలోని శివాలయం లో పంచాంగ శ్రవణం కోసం భక్తులు ప్రజలు తెలుసుకునేందుకు బారులు తీరి ఓపిగ్గా కూర్చున్నారు. ఇదేవిధంగా మండల గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు ఉగాది ప్రసాదాన్ని స్వీకరించారు..

# వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చటం అభినందనీయం : అర్తిమల్ల రమేష్



పెదకూరపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పెదకూరపాడు తూర్పు వీధి నందు (బస్టాండ్ సెంటర్) మార్గంలో తూర్పు వీధి యువత ఆధ్వర్యంలో మంగళవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించు చుకుని ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యదర్శి, పెదకూరపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్, మాజీ ఎంపీపీ గల్లా బాబు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వడ్లమూడి అప్పా రావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు గల్లా శివ ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు దాతలు కం కణాల తిరుపతి, అర్తిమళ్ళ రవితేజ, కంకణాల రంజిత్ లు ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయ మని ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రమేష్ అన్నారు. మానవ సేవే మాధవ సేవగా భావించి యువత ఇలాంటి సేవా కార్యక్రమాలను తలపెట్టడం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో వారివెంట చెరుకూరి అవినాష్, అర్తిమల్ల వెంకటేశ్వరరావు, పల్లపాటి మల్లి, రాచమంటి చందు, అయినీడి ఆనంద్, జగదీష్, అర్తిమల్ల యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగం

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన దుగ్గిరాల గ్రామంలో. దోస్త్ మరియు ఇన్సాన్ గ్యాస్ ఏజెన్సీస్ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని విజయవాడ ప్రధాన రహదారి లో దుగ్గిరాల కొత్త లాకులు వద్ద మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. మజ్జిగ చలివేంద్రాన్ని దోస్త్ అధ్యక్షులు మిక్కిలి నేని గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ మండువే సవిలో ప్రజల దప్పికని తీర్చేందుకు ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. పెరుగుతున్న ఉష్ణోగతల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ప్రధాన రహదారి మార్గాన వెళ్లే పాదాచారులకు ఈ మజ్జిగ చలివేంద్రం. దాహార్తిని




తీర్చేందుకు ఎంతో. ఉపయోగపడుతుందన్నారు . ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే వేసవి కాలంలో. చలివేంద్రం ద్వారా మంచినీరు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఉగాది పర్వదినాన ప్రారం భించడం ఎంతో సంతోషకరంగా ఉందని పలు వురు అన్నారు. గత దశాబ్ద కాలంగా కోవిడి సమ యంలో మినహా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి తోడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె వాసు, వల్లూరు నరసింహారావు, కొండపనేని యశ్వంత్, నక్కా చిరంజీవి హర్ష, గద్దె రవీంద్ర ,కొండపనేని కేశవరావు ,మహేష్ ,వంశీ సుబ్రహ్మణ్యం, రవీంద్ర, సైమన్ కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలను నమ్మించి మోసం చేసిన వైఎస్ జగన్‌కు బుద్ధి చెబుతాం




మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కార్పొరేషన్ లకు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి లేకుండా లీడ్ క్యాప్ సంస్థను కూడా నిర్వీర్యం చేసి ఐదు సంవత్సరాలు కొనసాగిన వైయస్ జగన్ ప్రభుత్వాన్ని ఓడించి మాదిగల సత్తా చూపిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంకటేశ్వరరావు మాదిగ హెచ్చరించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి మాల, మాదిగలను, జెండాలు మోసే కూలీలగానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 29 ఎస్సీ రిజర్వ్డ్ స్థానాలలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మాదిగలకు 15 స్థానాలు కల్పించి సమన్యాయం చేశారని ఆనందం వ్యక్తం చేశారు. మాదిగలను నమ్మించి మోసం చేసిన వైఎస్ జగన్ కు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని మాదిగ సంఘాల జేఏసీ అధ్యక్షులు పేరు పోగు వెంకటేశ్వరరావు మాదిగ హెచ్చరించారు. మంగళగిరి నగరంలోని ఐబిఎన్ భవన్ ప్రెస్ క్లబ్ నందు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నికలలో మాదిగలకు సమ న్యాయం పాటించి 15 సీట్లు కేటాయించిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కే మా మాదిగల మద్దతు అని అన్నారు. మంగళగిరి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న నారా లోకేష్ ను లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించుకుందామని పేరుపోగు వెంకటేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి 27 ఎస్సీ పథకాలను రద్దు చేసిన మాదిగలు ఓట్లు ఎందుకు వేయాలో వైయస్ జగన్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీంకోర్టులో మాదిగల తరఫున వైసీపీ ప్రభుత్వం ఒక్క లాయర్ను కూడా పెట్టకుండా మాదిగల వ్యతిరేకంగా మారిన వైయస్ జగన్ ఈ ఎన్నికల్లో భూస్థాపితం చేయాలని వెంకటేశ్వరరావు మాదిగ అన్నారు.ఎస్సీ లను మాదిగ, మాల, రెల్లి, కార్పొరేషన్లు చేసి ఆ కార్పొరేషన్లకు రూపాయి కూడా చెల్లించకుండా మోసం చేశారని మండిపడ్డారు. ఈ ఐదేళ్లలో ఎస్సీ కార్పొరేషన్ కి ఒక పైసా నిధులు కేటాయించకుండా లిడ్ క్యాప్ ను నిర్వీర్యం చేసిన వైయస్ జగన్ ను ఈ ఎన్నికల్లో మాదిగలు ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ మీడియా సమావేశంలో మాదిగ సంఘాల నాయకులు జె ప్రకాష్, కొదమల బెంజిమెన్, పొన్నగంటి రమేష్, వేజెండ్ల సుబ్బారావు, కటివరపు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నమ్మండయ్యా.. జనసేనలో ఏమీ లేదు

సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : నేను మొదటినుంచి చెప్తూనే ఉన్నాను , జనసేన లో ఏమీ లేదు పవన్ కళ్యాణ్ రాజకీయాలకు పనికిరాడు అని రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు మరో స్పష్టం చేశారు. మంగళవారం రూరల్ మండల పర్యటనలో రెంటపాళ్ల గ్రామంలో జనసేన పార్టీ నుంచి మాదిశెట్టి వెంకటేశ్వరరావు వైఎస్ఆర్సిపి లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు వెంకటేశ్వరరావుకు వైఎస్ఆర్సిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంబటి మాట్లాడుతూ సకల జన సంక్షేమం వైయస్ జగన్ తోనే సాధ్యమన్నారు. ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభించామని అయినా సమయం సరిపోక నిలిచిపోయిందన్నారు. మన ప్రభుత్వం రాగానే



పాకాలపాడు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి, ప్రారంభించే బాధ్యత నాదని రైతులకు మాట ఇచ్చారు. ఈ నెల 12వ తేదీన రాజుపాలెం నుంచి సత్తెనపల్లి మీదుగా గుంటూరు మార్గంలో జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం రోడ్ షో జరుగు తుందని, దానికి మన నియోజకవర్గ పరిధిలో రహదారికి ఇరువైపులా భారీ స్థాయిలో ప్రజలు హాజరై ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ఆశీర్వదించాలని కోరారు. మీ ఇంటికే పెన్షన్ రావాలన్నా, మీ గడప వద్దకే పరిపాలన సాగా లన్న ,సంక్షేమం కొనసాగాలన్నా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఇక్కడ నన్ను, పార్లమెంటు స్థానంలో అనిల్ కుమార్ ను గెలిపించి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని అభ్యర్థించారు. కార్యక్ర మంలో రూరల్ మండల నాయకులు, ప్రజాప్రతిని ధులు, వైయస్సార్సీపి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు

# ముప్పాళ్లలో 25 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక



ఈపూరు మేజర్ న్యూస్: వైసీపీ ప్రభుత్వానికి బై బై చెప్పి రాబోయే ఎలక్షన్‌లో బటన్ నొక్కి జగన్ ని ఇంటికి పంపటానికి మహిళలందూ సిద్ధం గా వున్నారని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు సతీమణి లీలావతి అన్నారు. పింఛన్ల పెంపు,సూపర్‌సిక్స్ పథకాలు, కలలకు రెక్కలు వంటి కార్యక్రమాల ద్వారా అక్కచె ల్లెళ్లకు కొండంత అండగా నిలుస్తా మంటున్న చంద్రబాబే ముఖ్యమంత్రి కావాలని మహిళలంతా ఇప్పటికే నిర్ణయానికి వచ్చేశారని ఆమె అన్నా రు. ఈపూరు మండలం ముప్పాళ్లలో వైసీపీకి చెందిన 25 కుటుంబాలు తెలుగుదేశంలో చేరారు, వారిందరికీ లీలావతి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీలో తమకు ఎలాంటి న్యాయం జరగలేదని గ్రామంలో చిన్న పనులు కూడా చేయలేదని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడిన లీలావతి ఎవరెన్ని మాటలు చెప్పినా రాష్ట్రంలో అభివృద్ధికి కేరాఫ్ అడ్రెస్ చంద్రబాబు మాత్రమే అని నమ్మి పార్టీలోకి వచ్చిన వారందరికీ సముచితమైన స్థానం కల్పించటం జరుగుతుంది అన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు హయంలో వినుకొండ నియోజ కవర్గం అంతా నిర్మించిన పక్కా ఇళ్లు,రహదార్లు,ఏర్పాటు చేసిన మౌలిక వసతులే అందుకు ఉదాహరణగా చెప్పారు. అలాంటి అభివృద్ధే మళ్లీ జరగాలంటే ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా జీవీని,ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయల్ని భారీమెజార్టీతో గెలిపించాలని ప్రజలందరీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమల శెట్టి బాలయ్య, మాజీ సర్పంచ్ మోదుగుల నరసింహారావు,విడపలపాటి అన్నమయ్య, జాస్తి బుచ్చారావు,కంచాటి చంద్రరావు,పులుకూరి రంగారావు,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలోకి వలసలు



నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేట నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసల జోరు కొనసాగుతోంది. స్థానిక పార్టీ కార్యాలయంలో రొంపిచర్ల మండలం సుబ్బయ్యపాలెం గ్రామం నుంచి వైసీపీ 25 ఎస్టి కుటుంబాలు టీడీపీలోకి చేరారు. నరసరావుపేట టీడీపీ ఉమ్మడి ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవరాయలు, డాక్టర్ చదలవాడ అరవింద బాబు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి అరవింద బాబు మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం గ్రామాల్లో తట్ట మట్టి పోయలేదన్నారు. వైసీపీ పాలనలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దోచుకోవడం,దాచుకోవడం మినహా అభివృద్ధి లేదన్నారు. ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ జనసేన,బిజెపి మద్దతుతో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అరవింద్ బాబు,ఎంపీ అభ్యర్థిగా తనను సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పులుకూరి జగ్గయ్య,గ్రామ నాయకులు ఇంటూరి ప్రసాద్, గాడిపర్తి వెంకట్ రావు,గాడిపర్తి వెంకటేశ్వర్లు, తెలుగు యువత నాయకులు గాడి పర్తి సురేష్, శాఖమూరి మారుతి, ఇంటూరి వేణు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో మళ్లీ గెలిచేది నేనే - ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేటలో మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచేది తనేనని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రొంపిచర్ల మండలంలో ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొంపిచర్ల మండలంలో అందరూ ఒకే మాట ఒకే బాట పై అన్నావని అన్నారు. గతం కంటే కూడా అధికంగా భారీ మెజారిటీ తో వైసిపి పార్టీ ఇక్కడ విజయం సాధిస్తుందన్నారు. మీరు కేవలం ఓటు అనే రెండు బటన్లు నొక్కండి. మీ కోసం జగన్ అభివృద్ధి అనే బటన్ ఐదు ఏళ్ళు నొక్కుతూనే ఉంటారు. అభివృద్ధి, సంక్షేమం కావాలంటే వాలంటరీ వ్యవస్థ కావాల న్నారు. బుధవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రొంపిచర్ల మండలంలోని జాతీయ రహదారి వద్ద గల పెట్రోల్ బంకు వద్ద కార్యకర్తలకు నాయకులకు అభివాదం చేస్తూ ముందుకు వెళ్తారన్నారు. మానేత ఇక్కడికి వస్తున్న సందర్భంగా మనమందరం కులమతాలకు పార్టీలకు అతీతంగా జగన్మోహన్ రెడ్డి గారికి భారీ స్వాగతం పలుకుదామన్నారు. రొంపిచర్ల మండలంలో గత ఎన్నికలలో 8300 మెజారిటీ రాగా 2024 సార్వత్రిక ఎన్నికలలో పదివేలకు పైగా మెజారిటీ వస్తుందని భావిస్తున్నానన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థికి ఒక బటన్ ఎంపీ అభ్యర్థికి ఒక బటన్ నొక్కండి జగనన్న ముఖ్యమంత్రి అవ్వడానికి సహకరించండన్నారు.

# సీఎం బస్సు యాత్రకు బందోబస్తు



నరసరావుపేట మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పల్నాడు జిల్లాలో నిర్వహిస్తున్న బస్సు యాత్రకు కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. బుధవారం బస్సు యాత్ర సాగే మార్గాన్ని ఇంటెలిజెన్స్ అధికారులతో కలసి పర్యవేక్షించి, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. పల్నాడు జిల్లా శ్యావల్యపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని గంటవారిపాలెం గ్రామం వద్ద నుండి రొంపిచర్ల, నకరికల్లు, రాజుపాలెం మీదుగా పిడుగురాళ్ల వద్దకు చేరుకుని అక్కడ బహిరంగ సభ నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల వరకు సుమారు 77 కి.మీ. సాగనున్న బస్సు యాత్ర ముగిసిన తర్వాత సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల గ్రామం వద్ద రాత్రి బస చేస్తారని తెలిపారు. బస్సు యాత్ర సాగే మార్గంలో ఉండే గ్రామాలను, స్థానికులను వీవీఐపీ కలిసే ప్రాంతాలను, బహిరంగ సభ నిర్వహించే ప్రదేశాన్ని పరిశీలించి, ఆయా ప్రదేశాల్లో అవసరమైన బందోబస్తు గురించి పోలీస్ అధికారులకు ఆదేశాలిచ్చారు. దీనిలో భాగంగా రోడ్ ఓపెనింగ్ పార్టీలు, బస్సు ముందు ఉండే అడ్వాన్స్ క్లియరెన్స్ బృందాలను, బస్సు వెంట వుండే రోప్ పార్టీ బృందాలను, ఏదైనా సంఘటన ఎదురైనపుడు వెంటనే స్పందించే క్విక్ రియాక్షన్ టీమ్ బృందాలను, అనుమానితులను పసిగట్టే నిఘా బృందాలను ఏర్పాటు చేయడానికి తగిన మార్గదర్శకాల తెలిపారు. అదే విధంగా బస్సు యాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన బందోబస్తును పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో సిద్దం చేయాలని సూచనలు చేశారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి, అవసరం అయిన చోట వాహనాల మళ్లింపు చేపట్టిన, ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తును విజయవంతం చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ఇతర జిల్లాల నుంచి వచ్చిన పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ముక్తినాథ్ వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం





మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి గుంటూరు ఛానల్ వద్ద ఉన్న ముక్తినాథ్ నగర్లోని ముక్తినాథ్ వృద్ధుల ఆశ్రమంలో ఉగాదిని పురస్కరించుకొని మంగళగిరి నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేష్ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం ఆశ్రమం నిర్వాహకులు అవ్వారు వెంకటేశ్వర్లు, శ్రీమతి మల్లేశ్వరి దంపతులు వృద్ధులకు అన్నదానం నిర్వహించి, వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం అవ్వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో నారా లోకేష్ 2019లో ఓడిపోయినప్పటికీ నాటి నుండి నియోజకవర్గంలో 29 రకాల సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్నారన్నారు. నియోజకవర్గ ప్రజలు లోకేష్ తోపాటు పార్లమెంటు టిడిపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు.

# వైభవంగా వార్షిక కళ్యాణోత్సవం




తాడికొండ, మేజర్ న్యూస్ : ఉగాది పర్వదినం సందర్భంగా తాడికొండ గ్రామంలోని స్వరాజ్ నగర్ నందు వేంచేసి ఉన్న గంగా బ్రమరాంబిక సమేత వీర చెన్న మల్లికార్జున స్వామి ఆలయంలో వార్షిక కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా స్వామివారికి విశేష అభిషేకములు, అర్చన, కల్యాణోత్సవం నిర్వహించారు. తదనంతరం పంచాంగ శ్రవణం జరిగింది. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు.

# వైభవంగా ఉగాది వేడుకలు



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : నగరంలోని పలు ఆలయాలలో మంగళవారం క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మూలవిరాట్‌లకు విశేష అభిషేకాలు అర్చనలు అలంకరణ జరిగాయి. తెల్లవారుజాము నుండే భక్తులు స్వామి దర్శనానికి బారులుతీరారు. స్వామిని దర్శించుకొని దేశం సుభిక్షంగా ఉండాలని ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా అందరు ఆయూఆరోగ్యాలతో ఉండాలని స్వామిని పూజించారు. ఉగాది ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సంవత్సరం తమ జీవితాలు ఎలా ఉంటాయో అని దేశ కాలమాన పరిస్థితులను తెలుసుకోవడం కోసమై పంచాంగ శ్రవణాన్ని ఆలకించారు. గృహాలలో స్వామిని పూజించి ఉగాదికి ఘనంగా స్వాగతం పలుకుతూ ఉగాది ప్రసాదాన్ని స్వీకరించారు. నగరంలోని బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, మారుతీ నగర్ మారుతీదేవాలయం, సంపత్‌నగర్ శారదాపీఠం, కొత్తపేట ఆంజనేయస్వామి దేవాలయం, ఆర్.అగ్రహారం వెంకటేశ్వరస్వామి దేవాలయం, పాతగుంటూరు వీరాంజనేయస్వామి ఆలయం, బ్రాడీపేట శివాలయం తదితర వీధులలోని ఆలయాలలో భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.

## అలరించిన భక్తి సంగీత విభావరి

గుంటూరు ( సాంస్కృతికం ) మేజర్ న్యూస్ : స్థానిక బ్రాడీపేట శ్రీ అభయ హస్త శిరిడి సాయిబాబా మందిరంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం స్వరరాగ సుధా ఆధ్వర్యంలో జరిగిన భక్తి సంగీతభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది గాయనీ గాయకులు కె.వి సాయి బాబా శర్మ, ఆర్ పి ఎల్ నరసింహారావు, కృష్ణ కుమారి లు తమ గాత్రధారణలో పలు భక్తి గీతాలను శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై రామకృష్ణ, తబలాపై షణ్ముఖ శర్మ వా జ్య సహకారం అందించారు. ఈ సందర్భంగా కళాకారులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## ఈశ్వర వరప్రసాద్ పరిషత్ నూతన సంస్థ ఆవిర్భావం




గుంటూరు ( సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ కళావేదికపై ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఈశ్వర వరప్రసాద్ పరిషత్ నూతన సంగీత, సాహిత్య సంస్థ ఆవిర్భావ సభ జరిగింది. సభకు సంస్థ సాహితీవేత్త ఎం రవి కృష్ణ అధ్యక్షత వహించారు. సభలో సాహితీవేత్త రావెల సాంబశివరావు, సంస్కృతి వ్యవస్థాపకులు సత్రాజుబాలచందర్, ఆరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, సాహితీవేత్త డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని సంస్థ ఆవిర్భావ విశేషాలను వివరించారు. సభానంతరం జరిగిన శాస్త్రీయ సంగీత కచేరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రముఖ సంగీత విద్వాంసురాలు మణిక్కవాసిగా %శీ% శ్రీ త్యాగరాజ స్వామి విరచిత ప్రహల్లాద భక్తి విజయం పై గాత్రకచేరి నిర్వహించారు. వయోలిన్ పై ఆర్ ది నకర్, మృదంగంపై కె అరుణ్ ప్రకాష్ వాద్య

## మండలంలో ఈమామ్, మౌజన్లకు దుస్తులు పంపిణీ



మాచవరం మేజర్ న్యూస్ : మాచవరం మండలంలోని అన్ని మసీదులో పనిచేసే ఈమామ్, మౌజలకు నరసరావుపేట పార్లమెంటరీ వైసిపి అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని దుస్తులను పంపిణీ చేయించడం జరిగిందని, జడ్పిటిసి జె శివ యాదవ్ అన్నారు. ఎంపీపీ టు షేక్ పెద్ద సైదా మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో మసీదులో పనిచేసే ఈమామ్, మౌజన్ గౌరవిస్తూ వైసీపీ ఎంపీ అభ్యర్థి, గురజాల నియోజ కవర్గం ఎమ్మెల్యే, కాసు మహేష్ రెడ్డి లు ఆర్థిక సహాయంతో పాటు, దుస్తులు పెట్టి గౌరవించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దారం అమ్ములు మా లక్ష్మారెడ్డి,వైస్ ఎంపీపీ చింతపల్లి నన్నే, రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ అల్లాబక్షు, మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ మహమ్మద్ జానీ, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## మాచవరంలో ఉగాది వేడుకలు



మాచవరం మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన మాచవరం చెన్నకేశవ స్వామి దేవాలయంలో క్రోదీనామ సంవత్సర ఉగాది నూతన పంచాంగాన్ని గ్రామస్తులకు వివరిస్తున్న ఆలయ పూజారి జలదేవలపల్లి సూర్య శర్మ ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ముందుగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పంచాంగ కార్యక్రమాన్ని ప్రారంభించారు . రైతులు అరకలతోనూ, ట్రాక్టర్ ద్వారా, బైకులలో వెళ్లి తమ పొలాల్లో చెట్టు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పూజారి పంచాంగాన్ని చదివి ఎవరు పేరు బలాలు బాగున్నాయో తెలుసుకుని వారే వెళ్లి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నేతి వెంకన్న స్వామి గుడిలో బ్రహ్మశ్రీ చల్లా శ్రీనివాస శర్మ పంచాంగ శ్రవణం



రాజుపాలెం మేజర్ న్యూస్: మండలంలోని దేవరంపాడు కొండపై వేంచేసిన శ్రీ మత్స్యవతారా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు 2024 పాల్గుణమాస ఉత్సవముల సందర్భముగా ఉగాది పర్వదినము ది.09-04-2024 న తిరునాళ్ళ మహోత్సవం నిర్వహించారు, ఉగాది పర్వదిన సందర్భముగా పంచాంగ శ్రవణం బ్రహ్మశ్రీ చల్లా శ్రీనివాస శర్మ సిద్ధాంతి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఫెస్టివల్ ఆఫీసర్ శ్రీమతి వి.లీలావతి, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు శ్రీ శ్యామకురి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు , కార్యనిర్వహణాధికారి శ్రీ గుర్రం శ్రీనివాస రెడ్డి పాల్గొనియున్నారు. ఈ సందర్భముగా ఉగాది పర్వదినమున అన్ని రకములుగా వచ్చినటువంటి ఆదాయమ 10,67,067 రూ వచ్చియున్నది. గత సంవత్సరం ఉగాది పర్వదిన మున 9,72,414 రూ వచ్చియున్నది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరము అదనంగా 94,653 రూ ఆదాయము వచ్చిందని ఈవో తెలిపారు.

## క్రోధి నామ సంవత్సరంలో అందరూ సుఖశాంతులతో ఉండాలి - మాజీ మంత్రి డొక్కా



తుళ్లూరు మేజర్ న్యూస్ క్రోధి నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని మాజీమంత్రి గుంటూరు పార్లమెంటరీ వైసీపీ అధ్యక్షులు డొక్కా మాణిక్య వర ప్రసాద్ పేర్కొన్నారు మంగళవారం రాజధాని అమరావతిలో వెంకటపాలెం గ్రామంలో కొలువై ఉన్న వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు వెంకటపాలెంలోని టిటిడి ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయాన్ని " క్రోధి నామ ఉగాది పర్వదినం పురస్కరించుకొని " స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం, భక్తులకు అన్నదాన సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏబిఎం చర్చి స్థల ఆక్రమణ



తెనాలి,మేజర్ న్యూస్:కొలకలూరు గ్రామ ఏబిఎం చర్చికి సంబంధించి గ్రామ మసీదు ప్రక్కన విడిది కొరకు ఉన్న స్థలాన్ని గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి పొన్నెకంటి సుశీల ఆక్రమణ చేసి కట్టడం నిర్మిస్తున్నారని ఏబిఎం సంఘ పెద్దలు,గ్రామస్థులు కట్టడం నిలిపివేయాలని మంగళవారం ఆందోళనకు దిగారు.ఇద్దరు మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొన్న పరిస్థితుల్లో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలతో మాట్లాడారు.మా పూర్వీకులు నుంచి వస్తున్న ఆచారం,నూతన వధువుకి ఆహ్వానం పలికేందుకు విడిది కొరకు ఏర్పాటు చేసుకున్నామని,స్థలం తక్కువగా ఉండడంతో నాటి ఏబిఎం సంఘ పెద్దలు,అప్పటి ముస్లిం మత పెద్దలతో మాట్లాడి ప్రహరీ గోడ నిర్మించే క్రమంలో రెండు అడుగులు మినహాయించి ప్రహరీ గోడ నిర్మించుకోవాలని కోరగా ముస్లిం పెద్దలు మానవత్వంతో గోడను పూర్తి చేసుకున్నారని ఏబిఎం పెద్దలు చెబుతున్నారు. ఇరు వర్గాల మాటలు విన్న తాలూక ఎస్ఐ ముస్లిం పెద్దలతో మాట్లాడి అప్పటి విషయాలను అడిగి తెలుసుకోగా మేము రెండు అడుగులు జరిగిన మాట వాస్తవమే,నాటి నుంచి ఈ స్థలం ఏబిఎం సంఘానిదే అని తెలిపారు. పొన్నెకంటి సుశీలను మీ వద్ద స్థలానికి సంబంధిన ఆధారాలు ఏమైతే ఉన్నాయో పత్రాలు చూపించా లని, నిర్మాణం ఆపాలని కోరా రు. ఇద్దరికి సర్దిచెప్పారు అసాం ఘిక సంఘటనలు ఏమైనా జరిగితే చర్యలుంటాయని ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.

## కొనసాగుతున్న టిడిపి నుంచి వైసీపీకి వలసలు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: టిడిపి నుంచి వైఎస్ఆర్సిపికి వలసలు కొనసాగుతున్నాయి. వెల్దుర్తి మండలం గంగలకుంట గ్రామానికి చెందిన 8 కుటుంబాలు వారు టిడిపి పార్టీనీ వీడి మంగళవారం వైసీపీలోకి చేరారు. ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని మళ్లీ రానున్నది వైసీపీ ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్: ఎమ్మెల్యే పిఆర్కె



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకునే పండుగ రంజాన్ పండుగ అని ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మాచర్ల పట్టణంలోని పిడబ్ల్యుడి కాలనీలోని మదీనా మసీదు నందు మంగళవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముస్లిం మత పెద్దలు, మైనార్టీ సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని, ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అల్లాను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయంలో యుగాది సంబరాలు, మహిళలకు పోటీలు





**విజయవాడ, మేజర్ న్యూస్ :** గవర్నర్ పేటలోని ఠాగూర్ స్మారక గ్రంధాలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సరం యుగాది సందర్భంగా జ్యోతి మహిళా మండలి, ఠాగూర్ గ్రంధాలయం సంయుక్త అధ్వర్యంలో మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళలు చురుకుగా, ఆసక్తిగా పాల్గొని తమలోని సృజనాత్మకతకు పదును పెట్టి రకరకాల రంగవల్లులు గీసినారు. రంగులతో వాటిని అందంగా అలంకరించి సృజన చూపినారు. ఈ సందర్భంగా గ్రంధాలయ అధికారిణి కే.రమాదేవి గారు మాట్లాడుతూ మహిళలు ఇంటి పనుల్లో తీరిక లేకుండా ఉండటం కాదని ఆట , పాటల్లో కూడా రాణించాలని, వారిలోని సృజన బయటకు తెలియాలని అన్నారు. వారిలో దాగి ఉన్న సృజనాత్మకత ను వెలికి తీయాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతరం మహిళలకు బహుమతులు అందచేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో జ్యోతి, మహిళా మండలి అధ్యక్షురాలు గంధం ఝాన్సీ, విద్యార్థిని , విద్యార్థులు, పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఎన్నికల సంవత్సరంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు మంగళవారం కలెక్టరేట్ లో స్పందన మీటింగ్ హాలులో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ వేడుకలలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె. చంద్రశేఖర రావు, ఆర్డీవో ఎం వాణి లతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలు ప్రారంభించారు. తొలుత వేద పండితులు వేద ప్రవచనం గావించారు. వేద పండిత. ముత్తేవి శ్రీనివాస శశికాంత్ పంచాంగ శ్రవణం గావించారు. షడ్రుచులు మేళవించి సంప్రదాయబద్ధంగా తయారు చేసిన ఉగాది పచ్చడి అతిథిలతో సహా ఆహుతులందరికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. పేరులోనే క్రోధం ఉంది, క్రోధాన్ని అధిగమించి మా విధుల్లో ఎలా ముందుకు వెళతామో, అలాగే ఈ ఏడాది ఎన్నికల సంవత్సరం, అనేక సవాళ్లు ఎదురవుతాయని, వాటిని అధిగమించే శక్తి నివ్వాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం వేద పండితులు అతిథులకు ఆశీర్వచనం పలికారు. ఈ వేడుకల సందర్భంగా దేవాదాయ శాఖ తరపున వేద పండితులు, అర్చక స్వాములను జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నటరాజ షణ్ముగం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గా కిషోర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈఓ ఆనంద్ కుమార్, సమాచార శాఖ డి డి వెంకటేశ్వర ప్రసాద్, విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు సర్వే ఏడి మనిషా త్రిపాఠి వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, చీఫ్ కోచ్ ఝాన్సీ, ఉయ్యూరు నగర పంచాయతీ కమిషనర్ పి వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చల్లపల్లిలో అట్టహాసంగా ప్రజా సంకల్ప యాత్ర



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ప్రజా సంకల్ప యాత్ర చల్లపల్లి మండలంలో అట్టహాసంగా సాగింది. టీడీపీ, బీజేపీ బలపరిచిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వల్లభనేని బాలసౌరి డా. మండలి బుద్ధప్రసాద్లు తొలిసారిగా కలిసి నియోజక వర్గంలో పర్యటిస్తుండటంతో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, పార్టీనేతల ఆధ్వర్యంలో చల్లపల్లి నుంచీ బైక్ ర్యాలీ జరిగింది. చల్లపల్లిలో అడుగడుగునా నేతలకు స్వా గతాలు పలికారు. ఎన్టీఆర్ పార్కు సెంటరులో ఎంపీటీసీ మేకా బంగారు బాబు గజమాలతో సత్కరించారు. స్థానిక ప్రధాన సెంటర్లో ఉపసర్పంచ్ ము మ్మనేని నాని ఆధ్వర్యంలో అంబరాన్నంటేలా స్వాగతం పలికారు. టపాసులు పేల్చి సందడిచేస్తూ క్రేన్ సహాయంతో భారీ గజమాలతో బాలసౌరి, బుద్ధ ప్రసాద్లను సన్మానించారు. పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద జనసేన నేత అడపా రాంబాబు ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో బారీ గజమా లతో సత్కరించారు. పడమరవీధిలోని జనసేన కార్యాలయం వద్ద నేతలు చోడగం విమల్ కృష్ణ, బొందలపాటి వీరబాబు, పసుపులేటి రవికుమార్ తదితరులు దుశ్శాలువాలతో సత్కరించి జనసేన కండువాలు మెడలో వేశారు. తొలుత అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంపీ బాలసౌరి, బుద్ధప్రసాద్లు నివాళులు అర్పించారు. నారాయణరావు నగర్ వద్ద ఆంజనేయస్వామి ఆలయంలో వల్ల భనేని అనుదీప్, మండలి వెంకట్రామ్ము పూజలు చేశారు. బస్టాండ్ సెంటర్లోని పంచముఖ అభయాంజనేయస్వామికి ఎంపీ బాలసౌరి పూజలు చేశారు. వక్కలగడ్డలో టీడీపీ నేతలు తాతినేని సాయి, పరిశె మౌళి, మహిళలు తదిత రులు స్వాగతం పలికారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు, రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య, టీడీపీ, జనసేన నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు. జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం

**మోపిదేవి మేజర్ న్యూస్ :** మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవస్థానం లో మంగళవారము ఉదయం 11 గం"లకు క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. దేవస్థాన ఆస్థాన వేద పండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మచే పంచాంగం శ్రవణం పట్టణం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాలు ప్రకారం 65 సంవత్సరాలు పైబడిన అర్చకులకు ఉగాది కానుక 10,116 రూపాయలు ఘంటసాల మండలం, శ్రీకాకుళం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకాకుళేశ్వర స్వామి వారి దేవస్థానము నందు అర్చకులుగా నిధులు నిర్వహించుచున్న అగ్నిహోత్రం భాస్కరాచార్యులుకి చల్లపల్లి ఎస్టేట్ దేవాలయముల ఉప కమిషనర్, కార్య నిర్వహణ అధికారి నల్లం సూర్య చక్రధరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ బొప్పాన సత్యనారాయణ గారు, వేద పండితులు, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు భక్తులకు పంచాంగ ములు స్వామివారి తీర్థ ప్రసాదములు అందించారు.

## భారతదేశంలో ఎం55 5జీ, గెలాక్సీ ఎం15 5జీలను ఆవిష్కరించిన శాంసంగ్ గెలాక్సీ




**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదే శంలోని అతిపెద్ద వినియో గదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, అత్యుత్తమ సెగ్మెంట్ -లీడింగ్ ఫీచర్లతో గెలాక్సీ ఎం55 5జీ, గెలాక్సీ ఎం15 5జీ అనే రెండు మాన్స్టర్ పరి కరాలను విడుదల చేసినట్లు ప్రకటించింది. అత్యంత ప్రజాదరణ పొందిన గెలాక్సీ ఎం సిరీస్ కు తాజా జోడింపులుగా వచ్చిన ఈ స్మార్ట్ ఫోన్స్‌లో సూపర్ అమోలెడ్ ప్లస్ డిస్ప్లే, మాన్స్టర్ బ్యాటరీ, శక్తివంతమైన ప్రాసెసర్లతో వినియోగదారులకు అత్యుత్తమ స్మార్ట్ ఫోన్ అనుభవాన్ని అందిస్తాయి.

## ఐఎఫ్సీ, క్లైమేట్ బాండ్స్ ఇనిషియేటివ్‌తో ఎన్ఎస్ఈ భాగస్వామ్యం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ) భారతీయ పరిశ్రమలోని వివిధ రంగాలపై దృష్టి సారించి ప్రత్యేకంగా రూపొందించిన తమ తొలి డీప్-డైవ్ వర్క్‌షాప్‌లను పూర్తి చేసినట్లు ప్రకటించింది. ఈ కీలకమైన కార్యక్రమాలు రెండు రోజుల పాటు వేర్వేరు వేదికల్లో జరిగాయి. రోజంతా జరిగిన ఈ వర్క్‌షాప్‌లు 'డీప్ డైవ్ ఇన్ గ్రీన్, సోషల్ అండ్ సస్టైనబిలిటీ (జీఎస్ఎస్) బాండ్ల జారీ ప్రక్రియ' నేపథ్యంతో జరిగాయి. ఐఎఫ్సీ రెజియో టెక్నికల్ అసిస్టెన్స్ సదుపాయం క్రింద హెచ్ఎస్బీసీ, కింగ్‌డమ్ ఆఫ్ నెదర్లాండ్స్ స్పాన్సర్ చేసిన ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్సీ), క్లైమేట్ బాండ్ ఇనిషియేటివ్ (సీబీఐ) ఉమ్మడి ప్రయత్నం ఇది.

## రష్మిక మందన్నతో టాటా టీ చక్ర గోల్డ్ సువర్ణ అవకాశం పోటీ గ్రాండ్ ఫైనల్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** దక్షిణ భారతదేశంలో రెండవ అతిపెద్ద టీ బ్రాండ్, టాటా టీ చక్ర గోల్డ్, తన మహోన్నత రుచిని వేడుక జరుపుకుంటుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటకలో గత 90 రోజులుగా ఎంతో ఆసక్తిగా నిర్వహిస్తున్న సువర్ణ అవకాశం పోటీని తమ బ్రాండ్ అంబాసిడర్ రష్మిక మందన్న సమక్షంలో ముగించింది. సువర్ణ అవకాశం పోటీ ముగింపులో భాగంగా 25 మంది ఉత్సాహభరితమైన విజేతలను ఒకచోట చేర్చింది, వారు అతిథులతో కలిసి, చక్కటి నటన, అందం గురించి తరచుగా గుర్తుచేసుకునే నటిని కలుసుకున్నారు. టాటా టీ చక్ర గోల్డ్ నిర్వహించిన ఈ కార్యక్రమం, విజేతలకు రష్మిక మందన్నను వ్యక్తిగతంగా కలుసుకునే చిరస్మరణీయమైన అవకాశాన్ని అందించింది. వారి విశేషమైన అనుభవానికి అదనపు గ్లామర్‌ను జోడించింది. రష్మికతో నిర్వహించిన ఆకర్షణీయమైన మీట్, గ్రీట్ సెషన్‌తో పాటు, టాటా టీ చక్ర గోల్డ్ 500 మంది అదృష్టవంతులైన విజేతలకు అద్భుతమైన బంగారు నాణెములను కూడా అందించింది.

## పంట కాలువకు నీరొచ్చిందోచ్



**కృత్తివెన్ను ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ :** బంటుమిల్లి లక్ష్మీపురం ప్రధాన పంట కాలవకు తాగునీరు విడుదల చేయడంతో మంగళవారం తహసిల్దార్ సుందర్ సింగ్ ఇరిగేషన్ డీఈ గణపతి కాలవలో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ త్రాగునీటి చెరువులు నింపేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎవరు ఇతరత్రా అవసరాలకు నీటిని దుర్వినియోగం చేయకూడదని అలా ప్రవర్తిస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్పంచులు ఎంపీటీసీలు, వీఆర్వోలు కార్యదర్శులు సచివాలయ సిబ్బంది సమిష్టిగా పనిచేస్తూ త్వరితగతిన మంచినీటి చెరువులు నింపేందుకు కృషి చేయాలని కోరారు. చేపల చెరువులకు నీటిని మళ్లించకుండా మండల, గ్రామస్థాయి కమిటీలు నిత్యం కాలువపై గస్తీ నిర్వహిస్తారని వివరించారు. ఎవరైనా నీటి చౌర్యానికి పాల్పడితే 102 నెంబర్ కి కాల్ చేయవచ్చన్నారు అందరు సహకరించాలని తహసిల్దారు విజ్ఞప్తి చేశారు. వంటకాలువకు నీరు రావడంతో మండల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శివప్రసాద్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో ఉగాది వేడుకలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఉగాదిని పురస్కరించుకుని పలు దేవాలయాల్లో ఉగాది వేడుకలు నిర్వహించారు. పురాతన దేవాలయంగా పేరొందిన లక్ష్మీనా రాయణ స్వామి వారి ఆలయ ఆవరణలో గల ఆంజనేయ స్వామి, గీతామంది రాలతో పాటు రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి దేవాలయం, గ్రామ దేవత లంకమ్మ అమ్మవారి ఆలయం, కొత్తపేట రోడ్డులోని సాయిబాబా దేవాలయం, 5వ వార్డులోని కంచి కామాక్షమ్మ వారి దేవాలయం, మండల పరిధిలోని పులిగడ్డ వెంకటే శ్వర స్వామి వారి ఆలయం, వేకనూరు సంతాన వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, ఉభయ ముక్తే శ్వర స్వామి వారి ఆలయాల్లో మంగళవారం ఉగాది వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించగా వంద లాది మంది భక్తులు పాల్గొని విశేష పూజలు నిర్వ హించారు. లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయ ధర్మకర్తలు పోతరాజు భాస్కరరావు, గీతామందిర కమిటీ చైర్మన్ యర్రంశెట్టి శ్రీహరి బాబు ల ఆధ్వ ర్యంలో అర్చనలు నిర్వహించి భక్తులకు వేప పూత తో కూడిన షడ్ రుచులు గల ప్రసాదాన్ని అందచే శారు. అనంతరం వైకాశ ఆగమ పండితులు దివి వాసుదేవ సీతారామ కృష్ణ చే పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు పంచాగ ప్రతులను ప్రసాదంగా అందచే శారు. అలాగే అద్దంకి సుబ్బారావు( బ్యాంక్ సుబ్బారావు) భక్తులకు ఉచితంగా శ్రీ విష్ణు సహస్ర నామ శోత్ర పారాయణ పుస్తకాలను అందచేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# మండు వేసవిలో కుప్పల నూర్పిడి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఒక ప్రక్క ఎండలు అగ్ని గుండాన్ని తలపిస్తున్న మరో ప్రక్క కూ లీలు వరి గడ్డి పనులతో ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. గతంలో డిసెంబర్, జనవరి నెలల్లో కోతలు అయిన వెంటనే కుప్ప నూర్పులు చేసుకుని సంక్రాంతి సమయా నికి ధాన్యాన్ని గృహాలకు చేర్చుకునేవారు. మారిన పరిస్థి తులకు అనుగుణంగా కుప్పవేసిన ప్రాం తంలో కళ్ళం ఏర్పాటు చేయడంతో 10 నుండి 20 సెంట్ల భూముల్లో అపరాలు దెబ్బతింటు న్నాయని నూర్పుల్లు జనవరిలో చేయడం రైతులు మాని వేశారు. మినుప పంట కూడా అయిన తరువాత వరి కుప్పల నూర్పిడి పనులు చేపడుతున్నారు. ఈ ఎండల్లో వరి గడ్డి పనులు చేయలేక కూలీలు మోహం చాటేస్తున్నా రు. ట్రాక్టర్‌కు సరిపడా కూలీలు కూడా రాకపోవడంతో ట్రాక్టర్ యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారు. ట్రాక్టర్ యజమాని రైతు నుండి ఎకరానికి 8 వేల రూపాయలు, రైతు ఇంటి వద్ద పురి ఏర్పాటు చేయాలంటే 9 వేల రూపాయలను తీసుకుంటారు. నేడు రైతు ఎకరానికి 10 వేల రూపాయలు ఇస్తాను అన్నా కూడా కుప్పలు నూర్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ఇంటి వద్ద పురి చుట్టుకునే రైతు కూడా నేడు అయిన కాడికి ధాన్యాన్ని కళ్ళంలోనే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రానున్న రోజుల్లో రైతులు వ్యవసాయం చేయాలంటే ఆకాశంలో అరుంధతి నక్షత్రం చూసినట్లుగా వచ్చే పరిస్థితులు ఉన్నాయి.





## 1,2 రెండు రోజుల్లో దొంగను పట్టుకుని సొత్తు రికవరీ చేస్తాం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సీసీ ఫుటేజ్ ఆధారంగా దొంగ ఎవరో కనిపెట్టామని ఎస్ఐ జి.రమేష్ అన్నా రు. సోమవారం అవనిగడ్డ యూనియన్ బ్యాంక్‌లో గోల్డ్ ఋణం కట్టేందుకు వచ్చిన మహిళను మోసగించి 50 వేల రూపాయలు కాజేసిన సంఘటన జరిగింది. ఈ సంఘటనపై ఎస్.ఐ జి రమేష్ కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేపట్టగా సిసి ఫుటేజ్ ఆధారంగా దొంగ ఎవరో కలిపెట్టామని దొంగ కొవ్వూరుకి చెందిన వ్యక్తిగా గుర్తించామన్నా రు. దొంగ ఎవరో తేలడంతో అతన్ని పట్టుకునే మా ర్గం సుగమం అయ్యిందని 1,2 రెండు రోజుల్లో దొంగను పట్టుకుని బాధితుల సొమ్ము రికవరీ చేస్తా మని ఎస్.ఐ మంగళవారం విలేకరులకు తెలిపారు.

## వైసీపీ కార్యాలయంలో..

# ఉగాది వేడుకలు





**నందిగామ, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండి తోక అరుణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పంచాంగ శ్రవణం నిర్వహించిన శ్రీ బాలకృష్ణ శాస్త్రి... వేడుకల్లో పాల్గొన్న వారికి, తెలుగు పంచాంగం.. ఉగాది పచ్చడి అందజేశారు.ఆ దేవుడి దయతో మన నందిగామ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెంది ప్రజలకు, పల్లెలకు, పట్టణాలకు మరింత మేలు జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ ప్రజల జీవితాలలో నూతన వెలుగులో నింపాలని కోరారు.పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో మెలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనం తరం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుని కలిసి శాలువాతో సత్కరించి., ఉగాది శుభాకాంక్షలు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలిపారు.



## నలుగురు పేద విద్యార్థుల దత్తత

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మైత్రి ఫౌండేషన్ ద్వారా బాలబాలికల కోసం చేపడుతున్న కార్యక్రమాలకు బందరు ప్రజల నుండి విశేష స్పందన లభి స్తోంది. ముఖ్యంగా భరోసామీద - భవిష్యత్తు బాలలది అనే కార్యక్రమం నచ్చి 4 గురు పేద విద్యార్థులను దత్తత తీసుకోవడానికి చిలకలపూడి ప్రాం తానికి చెందిన ఉపాధ్యాయురాలు అనిత ముందుకురావడం జరిగింది. స్థాని క కేవెన్‌హెచ్ నోబుల్ బాయ్స్ హాస్టల్‌లో నివసిస్తున్న 4 గురు పేద విద్యా ర్థులను దత్తత తీసుకుని వారి పోషణకు అవసరమైన ఖర్చుల నిమిత్తం మైత్రీ ఫౌండేషన్ ద్వారా 18 వేల రూపాయలు చెక్కును హాస్టల్ యాజమాన్యం వారికి అందాజేశారు. ఈ సందర్భంగా దాత అనిత మాట్లాడుతూ హాస్టల్ బాలలు ఇబ్బందులు పడుతున్న సమయంలో మైత్రీ ఫౌండేషన్ ద్వారా ఎన్నో రకాల సదుపాయాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం తనకు బాగా నచ్చిందని అటువంటి సంస్థలో భాగస్వామ్యం అవ్వడం సంతోషం గా ఉందని అంతేకాకుండా మైత్రీ సంస్థ కు విరాళం అందిస్తే ఇన్కమ్ టాక్స్ నుండి కూడా మినహాయింపు ఉండటం చాలా ఉపయోగకరం గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు కె.వేణుకుమార్, కార్యదర్శి రాధాకృష్ణ, సభ్యులు రామకృష్ణ మాస్టారు, రిలాక్స్ ప్రసాద్,తోకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పండగ పూట ప్రజలతో కొల్లు రవీంద్ర



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : పండగ పూట కొల్లు రవీంద్ర ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుకున్నారు. ఈ సందార్భంగా కొల్లు రవీంద్రా మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజే ప్రజలకు నిజమైన పండగ అని అన్నారు. సామాన్యంగా ప్రతి ఒక్కరూ పండగ రోజు కుటుంబంతో జరుపుకుంటారు కానీ కొల్లు రవీంద్ర మాత్రం నేరుగా ప్రజల దగ్గరికి వెళ్లి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటున్నారు.

## సుఖీభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

# పేదలకు అన్నదానం



**పెడన మేజర్ న్యూస్ :** సుఖీభవ ఫౌండేషన్ ప్రారంభించి మంగళవారం నాటికి సంవత్సర కాలం పూర్తయి ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా పట్టణ శివారులో ప్రాంతాలలో ఉంటున్న నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని ఆ ఫౌండేషన్ అధ్యక్షులు అద్దంకి నాగ శంకర్ తెలిపారు. ఈ మేరకు పెడన ప్రెస్ క్లబ్ అధ్యక్షుల ఆధ్వర్యంలో పేదలకు అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఉండేందుకే ఈ సుఖీభవ ఫౌండేషన్ ని ఏర్పాటు చేశామని పౌండేషన్ ప్రా రంభమైన నాటనుండి ఉచిత మెడికల్ క్యాంపు,నిరుపేద విద్యార్థులకు ఉన్న త విద్య కోసం నగదు సహకారం,పేదలకు అన్నదాన కార్యక్రమాలు,వస్త్ర దాన కార్యక్రమాలు, ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. అంతేగాక రాబోయే కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయ డానికి తమ ఫౌండేషన్ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోగంటి చిరంజీవి చౌదరి సంద్రం జ్ఞానేందర్ ముక్కు శివరామ పాండురంగారావు కాసాని అశోక్ కుమార్ మురాల సూర్య కుమార్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

# ప్రతి ఇల్లు కళకళలాడాలి





**చందర్లపాడు, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు.నందిగామ నియోజకవర్గ ప్రజలకు పార్టీ శ్రేణులకు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేవుడి దయ, ప్రజలందరికీ ఆశీస్సులతో మరోసారి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధిస్తుంది.. మరోసారి జగనన్న ముఖ్యమంత్రి గా రాష్ట్ర ప్రజలకు మరింత మేలు చేస్తారని చెప్పారు.నందిగామ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ప్రజలకు మేలు కలగాలని ప్రతి ఇల్లు కళకళలాడాలని ఆకాంక్షించారు.ముందుగా ఉగాది పర్వదినాన చందర్లపాడు విచ్చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ కి చందర్లపాడు మండల, గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రజాస్టార్ హఫీజ్ మసీదులో ఇఫ్తార్ విందు





**నందిగామ, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** పట్టణంలోని జామ (పెద్ద) మసీదులో రజాస్టార్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రొప్రైటర్ మహమ్మద్ హఫీజ్ మిత్ర బృందం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హఫీజ్ మాట్లాడుతూ రంజాన్ మాసం సమాజంలోని భక్తి,భావం, పవిత్రత, సేవా సంప్రదాయం, కట్టుబాట్లకు నిదర్శనం ఇదాయిత్ అంటే ముస్లిం సోదరులు తనతోపాటు పేదవారికి సహాయం చేయాలని ఇస్లాం చెప్పిన ప్రకారం మనందరం ఒకరికొకరు చేతోడు వా దోడులుగా ఉండాలన్నారు.

మగ్రిబ్ నమాజ్ అనంతరం భారీ లంగర్ ఏర్పా టుచేసి రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, హఫీజ్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.



## 22వ తేది మంగళవారం అమ్మవారి వార్షిక జాతర

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈ నెల 22 వ తేదీ మంగళవారం గ్రామ దేవత అమ్మవారి జాతర మహోత్సవానికి నిశ్చయం చేశారు. దివిసీమ కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా వీరాజిల్లుతున్న అవనిగడ్డ గ్రామ దేవత లంకమ్మ అమ్మవారి వార్షిక జాతర ఈ నెల 22 వ తేదీ మంగళవారం నిర్వహించేందుకు సిద్ధాంతి కవిత రామఫణిశర్మ ముహర్తం నిశ్చయించారు. మంగళవారం లంకమ్మ అమ్మవారి ఆస్థాన మండపంలో ఆలయ అభివృద్ధి మండలి కమిటీ చైర్మన్ అన్నపరెడ్డి రామదాసు, ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ముహర్తం నిశ్చయించేందుకు ఏర్పాటు చేయగా గ్రామ పెద్దల సమక్షంలో లగ్నపత్రికను రామఫణిశర్మ రాశారు. ఈ నెల 17 వ తేదీ బుధవారం శ్రీరామ నవమి అనంతరం 12.45 నిమిషాలకు లంకమ్మ అమ్మవారిని ఆలయం నుండి బయటకు తీసుకురావడం, ముందుగా అమ్మవారి పుట్టినింట చీర, సారె అందుకున్న అనంతరం గ్రామోత్సవానికి బయలుదేరుతుందని 5 రోజుల పాటు గ్రామంలో భక్తులచే పూజలు అందుకుని 22 వ తేదీ మంగళవారం ఉదయం 10.45 నిమిషాలకు అమ్మవారు ఆలయానికి చేరుకుంటుందని, అనంతరం గుడి సంబరం ప్రారంభం అవుతుందన్నారు. అనంతరం లగ్నపత్రికను రామఫణిశర్మ చైర్మన్ అన్నపరెడ్డి రామదాసుకు అందచేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ భక్తులు తమ తమ మ్రొక్కుబడులను చెల్లించుకుని ఆలయ ఆవరణలో గల హుండీలో కానుకలను చెల్లించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పంచాంగ శ్రావణం నిర్వహించి, పంచాంగ ప్రతులు ఉచితంగా అందచేశారు.



## తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**పెడన, మేజర్ న్యూస్ :** తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ వాటిని అనుసరిస్తూ ఉండాలని పట్టణ దేవాంగ ప్రముఖులు అన్నారు. ఈ మేరకు వారు పట్టణ తెలుగు వారికి నూతన క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం బ్రహ్మపురం శ్రీ రామలింగ చౌడేశ్వరి భజన గుడి వారు తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను మరవరాదని రాబోయే తరానికి మన సంస్కృతి సాంప్రదాయాలను వివరించి కాపాడుకోవాలని అన్నారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దేవాంగ ప్రముఖులు, బొడ్డు ఆనందరావు,పులి సాంబశివరావు,యక్కల శ్యామలరావు, బొడ్డు దీక్షానందుడు, పృథ్వి వినోద్, పింజల షణ్ముఖరావు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పొక్కునూరి మాధవ శర్మ చే పంచాంగ శ్రవణం



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** శ్రీ రామ లింగేశ్వర స్వామి వారి దేవస్థానము రా బర్ట్సన్ పేట మచిలీపట్నంలో ఉగాది సందర్భంగా పొక్కునూరి మాధవ శర్మచే పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఇఓ బి.సుబ్బారెడ్డి ఏర్పాటులన్నీ చేసియున్నారు. ముఖ్య అర్చక స్వాములు జి భాస్కర శర్మ భక్తులకు దర్శనం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.



## తంగిరాల సౌమ్యని కలిసిన ఎక్స్ సర్వీస్ మెన్ కమిటీ

**నందిగామ, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్‌లో మంగళవారం ఎన్డీఏ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య ని వారి కార్యాలయంలో ఎక్స్ సర్వీస్ మెన్ సభ్యులు కలిశారు. జిల్లా అధ్యక్షులు మోటూరి శంకర్రావు, నియోజకవర్గ అధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, అన్ని రామారావు, పుసులూరు లక్ష్మీనారాయణ, రఘురామరెడ్డి చావా హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న దుబాయ్ కరిముల్లా



**నందిగామ, ఏప్రిల్ 9,మేజర్ న్యూస్:** గత మూడు సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు, ఎంతోమందికి ఆర్థిక సహాయం అందించిన ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరీముల్లా తన మానవత్వాన్ని ఇంకోసారి చాటుకున్నారు. నందిగామ పట్టణం లోని 18 వ వార్డు డివిఆర్ కాలనీలో షేక్ జానీ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న కరిముల్లా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు కౌన్సిలర్ యాకూబ్ అలి, వైసిపి నాయకులు బందారు శేషు, షరీఫ్, కరిముల్లా మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీలోకి వలసలు



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** వైఎస్సార్ సీపీలోకి ఇతర పార్టీల నుంచి వలసలు కొనసాగుతున్నాయి. పెనుగంచిప్రోలు మండలం తోటచర్ల గ్రామానికి చెందిన 9 కుటుంబాలు ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన చూసి ఇతర పార్టీల వారు వైసిపి పార్టీలో చేరుతున్నారని జగనన్న ఐదేళ్ల పాలన దేశానికే ఆదర్శమని ఆయన అన్నారు. గొళ్ళ వెంకట్, చింత సూరిబాబు చౌదరి, గోళ్ళ గంగరాజు,కాకాని పెద్ద తిరుపతి రావు, మర్రపూడి వీరయ్య, గుమ్మ శివ,పపట్ల కిరణ్, కలదుడిగి బ్రహ్మం,గుమ్మ గోపి, తమ్మవరపు రాజు తదితరులు వైసీపీ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వసంత పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**మైలవరం, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రెడ్డిగూడెం, మైలవరం లలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. శ్రీరాంపురం గ్రామానికి చెందిననాదెండ్ల తరుణ్ సాయి సహకారంతో రెడ్డిగూడెం, మైలవరంలో ఉచిత అన్నదాన శిబిరంలో సుమారు 300 మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. రెడ్డిగూడెంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ వద్ద నాదెండ్ల తరుణ్ సాయి, హేమంత్ చౌదరి సహకారంతో ఉచిత అన్న దానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## చీమ చింతకాయతో ఆరోగ్య ప్రయోజనాలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వేసవి రావడంతోనే చీమ చింతకాయలు, ఈతకాయలు, ముంజికాయలు వచ్చేస్తాయి. వీటిల్లో చీమ చింతకాయలు తింటే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని మన పూర్వికులు చెబుతుంటారు. ముఖ్యంగా చీమ చింతకాయలు తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. వగరు రుచితో కొన్ని, తీపి రుచితో కొన్ని ఉంటాయి. అయితే తీపి చీమ చింతకాయలు తినాలి. చీమ చింతకాయ లోపలి గింజలను తినకూడదు. ఈ చీమ చింతకాయలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఎంటో తెలుసుకుందాం. చీమ చింతకాయలు తింటే శరీరానికి అవసరం అయిన రోగ నిరోధక శక్తి వస్తుంది. వీటిలో విటమిన్ ఎ,బి,సి లతో పాటు మెగ్నిషియం, ఐరన్ ఇంకా ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. జ్ఞాపకశక్తిని పెంచి ఏకాగ్రతను కల్పించే గుణం వీటిలోనే ఉన్నాయి. చీమ చింతకాయలను డయాబెటిక్ వ్యాధి గ్రస్థులు కూడా తగు మోతాదులో తినవచ్చు. బరువు తగ్గాలి అనుకునే వారికి చీమ చింతకాయలు మంచి ఆహారం కూడా చీమ చింతలో కాల్షియం నిల్వలు ఉన్న కారణంగా ఎముక బలానికి ఉపయోగపడుతుంది. మోతాదుకు మించి వీటిని తింటే జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. బాలింతలు, గర్భిణీలు వీటిని తినకుండా ఉండటమే మంచిది. వగరుగా ఉండే చీమ చింతకాయలను తింటే గొంతుకు పట్టుకుంటుంది. కావున వాటిని తినకుండా తీపి వాటినే తినడం మంచిది.

## రాష్ట్రవ్యాప్తంగా టీఆర్ఎస్ పార్టీకి 20 లక్షలు ఓట్లు




**నందిగామ, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** నియోజకవర్గ ప్రజలారా ఒక్కసారి నందిగామ ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి ప్రతి కుటుంబాన్ని వైద్య పరంగా, విద్య పరంగా,న్యాయపరంగా ఆదుకుంటాను, అండగా ఉంటాను అని తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ, నందిగామ ఎమ్మెల్యే అభ్యర్థి, విజయవాడ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి జై భీమ్ శ్రీనివాస అన్నారు. ఆదివారం నాడు మండలంలోని పలు గ్రామాలు పర్యటిస్తూ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే, నందిగామ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంలోని పిల్లలకు నాణ్యమైన విద్యను, నాణ్యమైన వైద్యాన్ని అందిస్తానని న్యాయ సహాయం చేస్తూ అండగా ఉంటానని అన్నారు.ప్రజల యొక్క సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడానికి రాత్రి, పగలు ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని,జై భీమ్ శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీకి 20 లక్షలు ఓట్లు వస్తాయని అన్నారు.వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలందరూ రబ్బర్ రబ్బర్ స్టాంప్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చవలసిన ప్రజలందరిని జై భీమ్ శ్రీనివాస కోరారు.

## సీఎం వైఎస్ జగన్‌ను, ఎమ్మెల్యే వంశీను మళ్ళీ ఆదరించాలి : వేంపాడు వైసీపీ కమిటీ



**గన్నవరం, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం వేంపాడు గ్రామంలో మూడు రోజుల నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం జరిగింది. సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను , గన్నవరం శాసనసభ్యులు వంశీ మోహన్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు వెళ్లి వివరించడం, కరపత్రలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ జిల్లా కార్యదర్శి బొకినాల శామ్యూల్, వేంపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు నాగనబోయిన శివ శంకర్, ఎంపీటీసీ సభ్యులు తెన్నేటి నటరాజు, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నాగనబోయిన సోమేశ్వర రావు, బ్యాంకు మాజీ డైరెక్టర్ మిద్దె ఆదం, కారుమూరు సునీల్ కుమార్ రెడ్డి, పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలతోనే పవన్ కళ్యాణ్ అవనిగడ్డ సీటు కేటాయించారు

## అవనిగడ్డ జనసేన పార్టీ అభ్యర్థి బుద్ధప్రసాద్



**మోపిదేవి ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మోపిదేవి జనసేన పార్టీ మండల కార్యాలయంలో మోపిదేవి మండల జనసేన పార్టీ ఆత్మీయ కలయిక కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు పోషడపు రత్న గోపాల్ ఆధ్వర్యంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు మెరకనపల్లి నరేష్ అధ్యక్షతన ఈ జనసేన పార్టీ ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో జనసేన పార్టీకి అవనిగడ్డ నియోజవర్గం టికెట్లు కేటాయించడంతో అవనిగడ్డ జనసేన పార్టీ అభ్యర్థిగా మండల బుద్ధ ప్రసాద్ ను పవన్ కళ్యాణ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భాగంగా మండలి బుద్ధ ప్రసాద్ ను జనసైనికులకు పరిచయం చేసే కార్యక్రమం మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మోపిదేవి లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బుద్ధ ప్రసాద్ పాల్గొని మోపిదేవి మండల జనసేనకులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు జనసైనికులు మాట్లాడుతూ చిత్తశుద్ధితో పనిచేసే అవనిగడ్డ జనసేన సీటును గెలిపించి తీరుతామని శపథం చేశారు. అనంతరం మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ రాత్రికి రాత్రి కండువాలు మార్చి టికెట్ తీసుకోలేదు అన్నారు. పవన్ కళ్యాణ్ నా భుజాన జనసేన కండువా కప్పిన క్షణం నుంచి నేను జనసైనికుడిని అని తెలిపారు నేను మీ వాడిని – మీరు నా వాళ్ళు , జనసైనికులు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోవద్దు అన్నారు. టీడీపీ వాళ్ళకే గుర్తింపు ఇస్తాననే అనుమానం వదిలేయండి . పొత్తు నేపథ్యంలో టీడీపీ, బీజేపీ నాయకులతో కలిసి పని చేయాల్సిన ఆవశ్యకత ఉంది అని అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించి జనసేన పార్టీని నియోజకవర్గంలో అజేయమైన శక్తిగా తీర్చిదిద్దుతా అన్నారు. నిస్వార్థ ఎమ్మెల్యేల నియోజకవర్గం అవనిగడ్డకు ప్రస్తుత ఎమ్మెల్యే అప్రతిష్ట తెచ్చారని, ప్రస్తుత ఎమ్మెల్యే ఐదేళ్లలో విపరీతంగా ఇసుక, బుసక, మట్టి దోపిడీ చేశారు అని తెలిపారు. సహజ వనరుల దోపిడీతో కూడబెట్టిన కోట్లు ఖర్చు పెట్టి మళ్ళీ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే దివిసీమ ఖ్యాతికి అప్రతిష్ట తెచ్చారు. సహజ వనరుల దోపిడీపై ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు స్పందించలేదు వైసీపీ పాలనలో వ్యవస్థ సర్వనాశనం చేశారు అని తెలిపారు. వైసీపీ పాలనలో గృహ నిర్భంధాలతో ప్రజాస్వామ్యాన్ని అణచివేశారు .భయపెట్టి అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ పాలనలో ప్రజలను పవన్ కళ్యాణ్ భయవిముక్తులను చేశారు . వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ సాధనే ధ్యేయంగా పవన్ కళ్యాణ్ ఎన్నో త్యాగాలు చేశారు . జగన్ నుంచి విముక్తి కలగకపోతే ఈ రాష్ట్రానికి భవిష్యత్ లేదని పవన్ కళ్యాణ్ గ్రహించి చేసిన త్యాగాన్ని జనసైనికులు మరువకుండా ఎన్నికల్లో సమిష్టిగా పని చేయాలి అని తెలిపారు. అనంతరం మోపిదేవి మండలం జనసైనికులు గ్రామాల వారీగా బుద్ధ ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం మోపిదేవి మండల జనసైనికులు ఆధ్వర్యంలో బుద్ధ ప్రసాద్కు మెమొంటోను జనసైనికులు పోషడుపు రత్న గోపాల్ ,కూరేటి రాఘవ, మేరకనపల్లి నరేష్ అందజేశారు.



## జనసేన గెలుపు కోసం సమీష్టిగా కృషి చేస్తాం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ గెలుపు కోసం సమిష్ఠిగా కృషి చేస్తామని జనసేన పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేస్తామని జనసేన పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావులు అన్నారు. మంగళవారం అవనిగడ్డలోని మాజీ ఉపసభాపతి, అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌కు జనసేన నేతలు మత్తి వెంకటేశ్వరరావు, చిలకలపూడి పాపారావులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మచిలీపట్నం పార్లమెంట్ కూటమి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌లు అఖండ మేజారిటీతో గెలవడం తథ్యం అన్నారు. నియోజకవర్గంలోని జనసేన పార్టీ అభివృద్ధి కోసం పలు సూచనలు చేశారు. వీటితో పాటు పలువురు జనసైనికులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మండలికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## వసంత సమక్షంలో టీడీపీలో చేరిన పాలంకి వర్గం



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** మండల వైఎస్ఆర్సిపి మాజీ అధ్యక్షుడు కూనప రాజు పర్వ పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు పాలంకి మోహన మురళి రెడ్డి తన భారీ అనుచరులతో కలిసి మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా మైలవరం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెడ్డిగూడెం మండల పరిధిలోని మద్దులపర్వ కూనప రాజు పర్వ రుద్రవరం రెడ్డిగూడెం తదితర గ్రామాల నుండి ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీగా తరలి వచ్చారు సుమారు 100 మందికి పైగా వైసీపీకి రాజీనామా చేసి వసంత సమక్షంలో టిడిపిలో చేరారు మైలవరంలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద రెడ్డి గూడెం మండలం మైలవరం మండలానికి చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలతో కోలాహలంగా మారింది వసంత పుట్టినరోజు ఉగాది పండుగ కూడా కావడంతో టిడిపి కార్యాలయం వద్ద కార్యకర్తలతో పండుగ వాతావరణం నెలకొంది ఎమ్మెల్యే వసంత సమక్షంలో పాలకే మురళి రెడ్డి తో పాటు గోగులమూడి రవీందర్ రెడ్డి. చీపు కృష్ణ అడపా రాంబాబు. వీరమల్ల సుధాకర్ వీళ్ళ అనుచరులతో కలిపి సుమారు వంద మంది తెలుగుదేశం పార్టీలోకి చేరారు ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కె విజయబాబు మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి బొమ్మిన కోటేశ్వరరావు చాట్ల చందా తదితరులు పాల్గొన్నారు

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి





**నందిగామ, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీఅభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య కోరారు.మంగళవారం చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామానికి చెందిన వైసీపీ నేతలు ముప్పాళ్ళ పసుపులేటి శేఖర్, దర్శి సాయి వారి అనుచరులతో కలసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.తంగిరాల సౌమ్య వారికి పసుపు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ మేరకు మాట్లాడుతూ, ప్రభుత్వాని నూకలు చెల్లాయని ప్రజల నుంచి టీడీపీకి వస్తున్న స్పందన చూస్తే అది నిరూపితమైందని అన్నారు. టీడీపీ ప్రవేశపెడుతున్న సూపర్‌సిక్స్ ఫథకాలలో వృద్ధాప్య పింఛను రూ.4వేలు ఇస్తామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పోయిందని, జగన్‌ను ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఎన్ని కల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెప్పి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.